తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | గురువారం 03 ఏప్రిల్ 2025 | పేజీలు-15

## మద్దూర్ మండలంలోని వివిధ గ్రామంలో ఉచిత సన్న బియ్యం పంపిణీ



## కోహెడ గ్రామపంచాయతీ షట్టర్ల

# వారసంత అంగడి వేలం ప్రకటన




**కోహెడ, ఏప్రిల్ 02 (ప్రజా జ్యోతి):**

గ్రామపంచాయతీ పరిధిలోని పాత భవనాల (3) షట్టర్లు మరియు నూతన కాంప్లెక్స్‌లోని (8) షట్టర్లు, అదనంగా వారసంత అంగడి వేలం వేయనున్నట్లు అధికారులు ప్రకటించారు. ఈ వేలం 03 ఏప్రిల్ 2025, గురువారం, ఉదయం 10:00 గంటలకు గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించబడుతుంది.

వేలం నియమ నిబంధనలు:

బహిరంగ వేలంలో పాల్గొనదలచినవారు గ్రామపంచాయతీకి ఎలాంటి బకాయి ఉండరాదు.

వేలంలో పాల్గొనాలనుకునేవారు డీడీ లేదా నగదు ద్వారా ముందుగా రుసుమును చెల్లించాలి.

డీడీ ఖాతా వివరాలు:

బ్యాంక్: కోహెడ

షట్టర్ల ప్రామాణిక రుసుము:

1. పాత భవనాల (3) షట్టర్లకు ?50,000/-
2. నూతన కాంప్లెక్స్‌లోని (8) షట్టర్లకు ?20,000/-
3. వారసంత అంగడి వేలం ?50,000/-

ఒక్క డీడీకి ఒకే షట్టర్ పొందే అవకాశం. మరొక షట్టర్ పొందాలనుకునే వారు అదనంగా మరొక డీడీ సమర్పించాలి.

వేలం పాటలో ఎవరు అత్యధిక రుసుము చెల్లించగలరో వారికి షట్టర్లు కేటాయించబడతాయి.

అంతిమ చెల్లింపు %డ% షరతులు

షట్టర్ కేటాయించుకున్నవారు వెంటనే 1/4వంతు (25%) అమౌంట్ చెల్లించాలి.

మిగిలిన మొత్తాన్ని ప్రతి నెల 5వ తేదీ లోపు చెల్లించాలి. అలాగే పోస్ట్-డేటెడ్ చెక్కులు సమర్పించాలి.

గ్రామపంచాయతీ ఏవైనా టెండర్లు రద్దు చేసే అధికారం కలిగి ఉంటుంది.

షట్టర్లకు సంబంధించిన విద్యుత్ బిల్లులు అద్దెదారులే చెల్లించాలి.

అనుమతి లేకుండా షట్టర్లలో మార్పులు/నిర్మాణాలు/రిపేర్లు చేయరాదు.

ఎలాంటి నష్టం జరిగినా, దానిని భరించే బాధ్యత అద్దెదారికి ఉంటుంది.

గ్రామపంచాయతీ నిబంధనలు పాటించని వారికి పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం చర్యలు తీసుకోబడతాయి.

వేలం కాలపరిమితి

ఈ టెండర్ 01.04.2025 నుండి 31.03.2026 వరకు అమలులో ఉంటుందని అధికారులు తెలిపారు.

మరిన్ని వివరాలకు: పంచాయతీ కార్యదర్శి నాగరాజు - 95532 56800 సంప్రదించగలరు.

## వేవ్స్-2025కు చిలీకి ఆహ్వానం



చిలీ అధ్యక్షుడు గాబ్రియేల్ బోరిక్ ఫాంట్ పర్యటన సందర్భంగా ఆ దేశ మంత్రి కరోలినా అరెడోండోను కలిసిన కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ ఎల్. మురుగన్

చిలీ అధ్యక్షుడు గాబ్రియేల్ బోరిక్ ఫాంట్ అయిదు రోజుల భారత పర్యటనలో భాగంగా.. ఆ దేశ సంస్కృతి, కళలు, వారసత్వ మంత్రి శ్రీమతి కరోలినా అరెడోండోతో కేంద్ర సమాచార, ప్రసారాలు, పార్లమెంటరీ వ్యవహారాల- మిగతా2లో

## అక్రమ సంబంధానికి

# అడ్డుగా ఉన్నారని..

### ముగ్గురు పిల్లల్ని ఊపిరాడకుండా చేసి చంపిన కన్నా తల్లి

పోలీసుల అదుపులో హంతకురాలు రజిత ఏ లావణ్య, ప్రియుడు సూరు శివ కుమార్

వివరాలు వెల్లడించిన: జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

2



# అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నారని..

**సంగారెడ్డి, ఏప్రిల్ 2 ,ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ.. రజిత ఏ లావణ్యకు ఇంటర్మీడియట్ 2వ సంవత్సరం చదువుతున్న సమయం (2013)లో తనకన్నా వయస్సులో 20 సంవత్సరాలు పెద్ద వాడైన అవురిచింతల చెన్నయ్య తండ్రి లేట్ రామయ్యతో వివాహ జరిగింది. వీరికి ముగ్గురు (1. %ూ%. సాయి కృష్ణ, వయస్సు: 12 సం,లు, 2. %ూ%. మధుప్రియ, వయస్సు: 10 సం,లు, 3. %ూ%. గౌతమ్, వయస్సు: 8 సం,లు) పిల్లల సంతానం కలదు. వీరి స్వస్థలం మెధక్ పల్లి గ్రామం, తలకొండపల్లి మండల్, రంగారెడ్డి జిల్లా. గత 3-సంవత్సరాల క్రితం అమీన్పూర్ గ్రామం, బీరంగూఢ, రాఘవేంద్ర కాలనీలో నివాసం ఉంటూ చెన్నయ్య వాటర్ ట్యాంకర్ డ్రైవర్ గా, రజిత ఏ లావణ్య ప్రైవేట్ స్కూల్ టీచర్ గా పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు.

సుమారు 6 నెలల క్రితం రజిత ఏ లావణ్య 10వ తరగతి క్లాస్మేట్స్ అందరూ కలిసి %+వ ఎశీస్త్రవ్ప్రవతీ% పార్టీ జరుపుకుందామని ప్లాన్ చేసుకుంటున్న సమయంలో తన 10వ తరగతి క్లాస్ మేట్ అయిన శివతో స్నేహం మరితగా ఏర్పడి రోజు చాటింగ్, కాల్స్, వీడియో కాల్స్ మాట్లాడేవారు. చాలా సార్లు శారీరకంగా కూడా కలవడం జరిగింది.

రజిత ఏ లావణ్యకు, చెన్నయ్యకు ఎక్కువ ఏజ్ గ్యాప్ ఉండడం వల్ల మొదటి నుండే రజితకు చెన్నయ్య అంటే ఇష్టం ఉండేధి కాదు. తరచూ గొడవలు పడేవారు. శివ కలిసినప్పటి నుండి రజిత జీవితం ఆనందంగా ఉందని, శివకు పెళ్లి కాకపోవడంతో ఎలాగైనా అతన్ని పెళ్లి చేసుకుని జీవితాంతం సుఖంగా ఉండాలని అనుకొని, పెళ్లి చేసుకోమని శివను ఆడగగా ఒకవేళ రజితకు పెళ్లి కాకపోయి ఉంటే, పిల్లలు లేకుంటే ఉంటే ఒంటరీగా తనతో వస్తా అంటే ఖచ్చితంతా పెళ్లి చేసుకుంటా అని చెప్పడంతో, శివ ను పెళ్లి చేసుకోవాలంటే పిల్లల అడ్డు తొలగించుకోవాల్సిందే అని నిర్ణయించుకొని, తేదీ: 27.03.2025 సాయంత్రం 6: గంటలకు పిల్లలను చంపేస్తాను అని శివకు చెప్పగా ఆ పనిని త్వరగా పూర్తి చేయమని అనడంతో.. అదే రోజు రాత్రి తన భర్త భోజనం చేసి రాత్రి 10.00 గంటలకి ట్యాంకర్ తీసుకొని చందానగర్ వెళ్ళగా అదే మంచి సమయం అని భావించి, మొదటగా పెద్ద కొడుకు సాయికృష్ణ ను, కూతురు మధుప్రియ ఆతర్వాత చిన్న కొడుకుని గౌతమ్ ను ఇలా ముగ్గురిని ఒకరి తరువాత ఒకరిని ముక్కు, మూతిపై టవల్ వేసి, చేతితో గట్టిగా అధిమి పట్టుకొని, ఊపిరాడకుండా చేసి, చంపివేసినట్లు విచారణలో తేలింది.

ఏ-1, ఏ-2 లు కుట్ర పన్ని పిల్లల్ని అడ్డు తొలగించుకోవాలని ఏ-2 ప్రోత్సహించగా ఏ-1 అత్యంత కిరాతకంగా ముగ్గురు పిల్లలను ఊపిరాడకుండా చేసి చంపివేసిందని, నిందితులిద్దరిని అదుపులోకి తీసుకోవడం జరిగిందని, రిమాండుకు తరలించడం జరుగుతుంది అన్నారు.

నిందితుల వివరాలు:

%ూ%1: రజిత ఏ లావణ్యకు భర్త చెన్నయ్య, వయస్సు: 30 సంవత్సరాలు, వృత్త: ప్రైవేట్ స్కూల్ టీచర్, నివాసం రాఘవేంద్ర కాలనీ, బీరంగూడ గ్రామం, అమీన్పూర్ మండలం, స్వస్థలం మెధక్ పల్లి గ్రామం, తలకొండపల్లి మండల్, రంగారెడ్డి జిల్లా.

%ూ%1: సూరు శివ కుమార్ తండ్రి రాములు, వయస్సు: 30 సంవత్సరాలు, వృత్తి: ప్రైవేట్ ఉద్యోగి, నివాసం: గోడుకొండ్ల గ్రామం, చింతపలి మండలం, నల్గొండ జిల్లా.

ఈ ప్రెస్ మీట్ నందు పటాన్ చెర్వు డియస్పీ రవీందర్ రెడ్డి, అమీన్పూర్ ఇన్స్పెక్టర్ నరేష్, పటాన్చెర్వు డిఐ రాజు ఇన్స్పెక్టర్, అమీన్పూర్ ఎస్ఐలు సోమేశ్వరి తదితరులు ఉన్నారు.

# సెంట్రల్ వర్శిటీ విద్యార్థులకు మద్దతుగా సెలబ్రెటీలు

**హైదరాబాద్ :** హైదరాబాద్ గచ్చిబౌలిలోని 400 ఎకరాల పచ్చని భూమిని కాపాడాలంటూ కొన్ని రోజులుగా ఆందోళన జరుగుతోంది. కంచ గచ్చిబౌలిలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ క్యాంపస్ లోపల ఉన్న ఈ భూములను అభివృద్ధి పేరట ప్రైవేట్ వ్యక్తులకు ఇవ్వడానికి తెలంగాణ ప్రభుత్వం ప్రయత్నాలు చేసింది. అయితే పచ్చదనం, వన్య ప్రాణులు ఉన్న ఈ ప్రాంతాన్ని అభివృద్ధి పేరిట నాశనం చేయొద్దంటూ కొన్ని రోజులుగా విద్యార్థులు, వివిధ సంఘాలు ఆందోళన చేస్తున్నాయి. ఈ ఆదివారం రా?త్రి క్యాంపస్లో భూమిని చదును చేయడానికి ప్రయత్నం చేసినప్పుడు పెద్ద గొడవే జరిగింది. ఆందోళన చేసిన విద్యార్థులను అరెస్ట్ చేశారు. ప్రభుత్వం ప్రొక్లెయిన్లతో చెట్లను తొలగిస్తున్నప్పుడు.. కొన్ని పక్షులు అరుస్తున్నట్లుగా ఉన్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. వాటిని షేర్ చేస్తూ ఈ భూమిని పరిరక్షించాలని కొంతమంది సెలబ్రిటీలు కూడా కోరుతున్నారు. ఇప్పుడు యాంకర్ రష్మీ కూడా అదే డిమాండ్ చేసింది. యాంకర్, నటి రష్మి గౌతమ్ తన ఇన్ స్టాలో ఓ వీడియోను విడుదల చేసింది, అందులో ఆమె ప్రభుత్వాన్ని హెచ్సీయూ విషయంలో నిర్ణయాలు తీసుకునేటప్పుడు పక్షులు , జంతువులను గుర్తుంచుకోవాలని కోరింది. సోషల్ మీడియాలో వైరల్ అయిన ఒక క్లిప్‌ను యాడ్ చేసి రష్మి గౌతమ్ ఈ వీడియోను పోస్ట్ చేసింది, అందులో హెచ్సీయూ దగ్గర ఉన్న భూమిపై చెట్లు నరికివేస్తుండగా.. అక్కడ ఉన్న నెమళ్లు దారుణంగా ఏడుస్తున్నట్లు చూపించారు. "నేను ఈ వీడియోను పోస్ట్ చేసిన తర్వాత నాకు చాలా వ్యతిరేకత వస్తుంది. అయితే, ఈ వీడియో ఏ రాజకీయ ఆలోచనా విధానానికి వ్యతిరేకం కాదు. ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ లేదా మన దేశంలోని ఏ అభివృద్ధి పనులకు వ్యతిరేకంగా కూడా నేను ఈ వీడియోను పోస్ట్ చేయడం లేదు." అన్నారు. ఆ తర్వాత ఆమె... "హెచ్సీయూలో జరుగుతున్న పోరాటం అందరికీ తెలుసు. అందరూ సోషల్ మీడియాలో ఆల్ ఐస్ ఆన్ హెచ్సీయూ అని పోస్ట్ చేస్తున్నారు. నేను చాలా కంఫర్టబుల్‌గా నా అపార్ట్‌మెంట్ నుంచి ఈ వీడియోను పోస్ట్ చేస్తున్నాను. ఈ అపార్ట్‌మెంట్ నిర్మించినప్పుడు, చాలా చెట్లు మరియు జంతువులు చనిపోయి ఉంటాయని నాకు కూడా తెలుసు. ఇప్పుడు నేను ఇక్కడ కూర్చుని.. ఈ వీడియోను చేసేసి... ఏది సరైనది, ఏది తప్పు అని మాట్లాడటం చాలా సులభం." అని కామెంట్ చేసింది. కానీ ఒక సామాన్యురాలిగా, ఈ సమస్య ఎందుకు వచ్చిందనే దాని గురించి అంత డీటైయిల్డ్‌గా తెలీదు అని పేర్కొంటూ, "దాని చట్టపరమైన అంశాలు ఏమిటి అన్న దానిపై నాకు అంతగా అవగాహన లేదు." అన్నారు.




**మనం మారడానికి ఇది అవకాశం**

కంచ గచ్చిబౌలి భూ వివాదంపై చాలా మంది సెలబ్రిటీలు మాట్లాడారు. కల్కి డైరక్టర్ నాగ అశ్విన్, బహు?భాషా నటుడు ప్రకాశ్‌రాజ్, నటి రేణూ దేశాయ్ వంటి వారు ఇది సరైంది కాదన్నారు. తెలుగులో సెలబ్రిటీ యాంకర్‌గా ఉన్న రష్మి కూడా ఇప్పుడు ఆ జాబితాలో చేరింది. తనకు రాజకీయాలతో సంబంధం లేదని.. కేవలం మూగ జీవాల ఆవేదన చూడలేకనే ఇలా మాట్లాడుతున్నా అని ఆమె చెప్పుకొచ్చింది. ముందు ఎలాంటి నిర్ణయం తీసుకున్నా.. కనీసం పక్షులు, జంతువులు అరుస్తున్న వీడియో చూశాక అయినా మారాలని కోరింది. "సాధారణ వ్యక్తిగా, నిన్న రాత్రి విడుదలైన ఆ వీడియోలో ఆ పక్షులన్నీ ఏడుస్తున్న శబ్దం విన్న తర్వాత - ఆ పక్షులు, నెమళ్లు మాత్రమే కాదు, అక్కడ నివసిస్తున్న

# వేవ్స్-2025కు చిలీకి ఆహ్వానం

-మొదటిపేజీ తరువాయి

శాఖ సహాయ మంత్రి డాక్టర్ ఎల్. మురుగన్ సమావేశమయ్యారు.

వేవ్స్-2025కు చిలీని ఆహ్వానించిన కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ ఎల్. మురుగన్

ప్రధానంగా మే 1 నుంచి 4 వరకు జరగబోయే ప్రపంచ దృశ్య, శ్రవణ వినోద సదస్సు (వేవ్స్)తోపాటు పలు అంశాలపై గౌరవ మంత్రి చర్చించారు. ఈ కార్యక్రమానికి ఆహ్వానాన్ని అందించిన గౌరవ మంత్రి.. భారతీయ శిల్పకళా నైపుణ్యాన్ని చాటేలా ఉన్న చిత్రపటాన్ని శ్రీమతి కరోలినా అరెడోండోకు బహూకరించారు. చిలీ రాయబార కార్యాలయ మూడో కార్యదర్శి శ్రీ మార్టిన్ గోర్మాజ్ సహా ఆ దేశ ప్రతినిధి బృంద సభ్యులు కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు. విదేశీ వ్యవహారాల శాఖ అండర్ సెక్రటరీ శ్రీ లక్ష్మీ చంద్ర, సమాచార- ప్రసార మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి (చలనచిత్రాలు) డాక్టర్ అజయ్ నాగభూషణ్ ఎం.ఎన్ కూడా పాల్గొన్నారు.

మరింత బలోపేతమవనున్న భారత్ %-% చిలీ సహకారం

చిలీ అధ్యక్షుడు శ్రీ గాబ్రియేల్ బోరిక్ ఫాంట్ ఏప్రిల్ 1 నుంచి 5 వరకు అధికారికంగా భారత పర్యటనలో ఉన్నారు. ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలకు 76 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ పర్యటన చేపట్టారు. న్యూఢిల్లీతో పాటు ఆగ్రా, ముంబయి, బెంగళూరు నగరాల్లో అధ్యక్షుడు బోరిక్ పర్యటించనున్నారు. అధ్యక్షుడు బోరిక్ భారత పర్యటనకు రావడం ఇదే తొలిసారి.

రెండు దేశాల మధ్య ఆర్థిక సంబంధాలను మరింత విస్తరించడం లక్ష్యంగా సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం దిశగా చర్చలను ప్రారంభించాలని గౌరవ భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ, చిలీ అధ్యక్షుడు శ్రీ గాబ్రియేల్ బోరిక్ ఫాంట్ అంగీకారానికి వచ్చారు. ఖనిజాలు, ఇంధనం, రక్షణ, అంతరిక్షం, వ్యవసాయం వంటి కీలక రంగాలను పరస్పర సహకారానికి అపార అవకాశాలున్న రంగాలుగా గుర్తించి, వాటిపై చర్చించారు.

యోగా, ఆయుర్వేదానికి చిలీలో పెరుగుతున్న ప్రజాదరణ.. రెండు దేశాల మధ్య సాంస్కృతిక వినిమయానికి నిదర్శనం. ఈ నేపథ్యంలో ఇరుదేశాల మధ్య సన్నిహిత సంబంధాలకు ఆరోగ్య రక్షణ అంశం ఆశాజనకమైన మార్గంగా నిలిచింది. విద్యార్థి వినిమయ, ఇతర కార్యక్రమాల ద్వారా.. సాంస్కృతిక, విద్యా సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాల్సిన ఆవశ్యకత ఉందని ఇద్దరు నేతలూ స్పష్టం చేశారు.

# మద్దూర్ మండలంలోని వివిధ గ్రామంలో ఉచిత సన్న బియ్యం పంపిణీ





**– ఈ పథకం పేదల గుండెల్లో నిలుస్తుంది:పిఏసిఎస్ చైర్మన్ నర్సిములు**

**– సన్న బియ్యం పంపిణీ చరిత్రాత్మకం:కోస్గి మార్కెట్ కమిటీ చైర్మన్ ముద్ధి బీములు**

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి ఏప్రిల్ 02:

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పథకాన్ని మద్దూర్ మండలంలోని ఖాజీపూర్,మద్దూర్,దొరేపల్లి గ్రామంలో కోస్గి మార్కెట్ కమిటీ చైర్మన్ ముద్ధి బీములు,పిఏసిఎస్ చైర్మన్ నర్సిములు,మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి, ప్రారంభించి లబ్ధిదారులకు స్వయంగా బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పిఏసిఎస్ చైర్మన్ నర్సిములు, సి.చంద్రప్ప ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేదల కోసం మహత్తరమైన పథాకానికి శ్రీకారం చుట్టారని అన్నారు. రాష్ట్రంలో దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా సన్న బియ్యాన్ని ప్రభుత్వం సరఫరా చేస్తుంది అన్నారు. ఈ పథకం పేదల గుండెల్లో నిలుస్తుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ఉద్దేశ్యం, సామాన్య ప్రజలకు ఆర్థిక భారం తగ్గించి,వారి జీవన ప్రమాణాలను మెరుగు పరిచేలా చేయడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఈ పథకం ద్వారా అర్హత గల కుటుంబాలకు నాణ్యమైన బియ్యాన్ని ఉచితంగా పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని,ప్రతి పేద కుటుంబం ఆకలికి గురి కాకుండా, మంచి పోషకాహారాన్ని సమృద్ధిగా అందుకునేలా ఈ పథకం రూపొందించ బడిందని తెలిపారు. అందరి సహకారంతో ఈ కార్య క్రమాన్ని సజావుగా అమలు చేస్తామని తెలిపారు. బియ్యం పంపిణీలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా అధికారులు చర్యలు తీసు కోవాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో అర్హులైన పేద ప్రజలందరికి రేషన్ కార్డులలతో పాటు, ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు సి.చంద్రప్ప, సంజీవ్, డీలర్ శ్రీలత, వీరారెడ్డి, విఓఎ, జి.రఘు, యండి.ఖాజా, కృష్ణ, బీములు, లాలప్ప, ఆశా కార్యకర్తలు అంగన్వాడీ టీచర్, జిల్లా అధికారులు, మండల అధికారులు, మండల నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# హెచ్ సి యు భూముల వేలం పాటను ఆపాలి: సిపిఎం పార్టీ డిమాండ్

**– విద్యార్థులపై అక్రమ కేసులు ఏత్తివేయాలి:సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గోపాల్**

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఏప్రిల్ 02:

హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయ భూముల వేలంపాటను ఆపాలని ప్రశ్నించిన విద్యార్థులపై మరియు సిపిఎం నాయకులపై పెట్టిన అక్రమ కేసులను ఏత్తివేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గోపాల్ డిమాండ్ చేశారు.సిపిఎం నాయకులు విద్యార్థుల అక్రమ అరెస్టులను నిరసిస్తూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం రోజు దామరగిద్ద మండల కేంద్రంలో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గచ్చిబౌలిలోని 400 ఎకరాల యూనివర్సిటీకి సంబంధించిన భూములను ప్రభుత్వం వేలంపాటను తక్షణమే ఆపి విశ్వవిద్యాలయానికి భూములను అప్పగించాలని డిమాండ్ చేశారు. భూమిలోకి కార్పొరేట్ శక్తులు ప్రవేశిస్తే పర్యావరణం దెబ్బతింటుందని జీవ వైవిధ్యం నాశనం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు భవిష్యత్తులో నూతన భవనాలు వసతి గృహాలు కోర్సులు తదితర అనేక అవసరాలకు ఉపయోగపడే భూములను విశ్వవిద్యాలయానికే కేటాయించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు ప్రజల న్యాయమైన డిమాండ్ ను ఆలోచన చేయకుండా ప్రశ్నించిన విద్యార్థులను రాజకీయ పార్టీలను నిరంకుశంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అణచివేస్తుందని విమర్శించారు.



యూనివర్సిటీకి సంబంధించిన భూముల పై ప్రభుత్వం అడుగుపెట్టే అర్హత లేదని అన్నారు భవిష్యత్తులో విశ్వవిద్యాలయాలను పరిశోధన కేంద్రాలుగా మార్చి అభివృద్ధి చేయడం మానేసి యూనివర్సిటీలలోకి ప్రభుత్వం కార్పోరేట్ శక్తులను ప్రోత్సహించడం ఏమిటి అని ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని 400 ఎకరాల భూమి HCU కు అప్పగించాలని రాష్ట్రవ్యాప్తంగా అక్రమంగా అరెస్టు చేసిన సిపిఎం నాయకత్వాన్ని విడుదల చేసి విద్యార్థులపై అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజలను కలుపుకొని దీర్ఘ కాల ఆందోళన పోరాటాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి అంజిలయ్య గౌడ్, జోషి, అరుణ్, మోహన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోరాట యోధుడు సర్వాయి పాపన్న గౌడ్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

మెదక్ (ప్రజాజ్యోతి )ఏప్రిల్ 02

బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు.బుధవారం ఐడిఓసి కార్యాలయంలో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలకు అదనపు కలెక్టర్ నగేష్, బీసీ సంఘం నాయకులతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా సర్వాయి పాపన్న గౌడ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గొప్ప స్వాతంత్ర్య సమర యోధుడని అతని సేవలను కొనియాడారు. సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కుల, మత, జాతి విభేదాలు లేకుండా సమసమాజ నిర్మాణ స్థాపన కోసం పోరాటం చేసిన గొప్ప పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న అని అన్నారు. సర్వాయి పాపన్న 17వ శతాబ్దంలో బహుజన రాజుగా చరిత్రలో నిలిచారని పేర్కొన్నారు. గౌడ కులస్తుల




సంక్షేమం కోసం పోరాడిన మహెూన్నత వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారులు వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులన్నింటినీ నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, వేగవంతంగా పూర్తి చేయాలి:

**– జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు**



గద్వాల ఏప్రిల్ 02 (ప్రజా జ్యోతి ప్రతినిధి):

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు పరిశీలించారు. బుధవారం గద్వాల మండలంలోని నల్లదేవుని గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు, పురోగతిని జిల్లా అదనపు కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిర్మాణపు పనులన్నింటినీ నాణ్యత ప్రమాణా లు పాటిస్తూ, వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. నిర్మాణ నాణ్యత పై రాజీపడకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశిం చారు. చేపడుతున్న పనులపై సంబంధిత అధికారులకు తగు సలహాలు, సూచనలు అందజేశారు.అనంతరం లబ్ధిదారులతో ప్రత్యక్షం గా మాట్లాడి, నిర్మాణంలో ఉన్న గృహాలకు సంబంధించి వారి సమస్యలు, సూచనలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఉమా దేవి, సంబంధిత శాఖల అధికారులు, గ్రామ ప్రజలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా సయ్యద్ ఫసియుద్దిన్



నాగర్ కర్నూల్, ఏప్రిల్ 2 ప్రజా జ్యోతి

నాగర్ కర్నూల్ బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీగా న్యాయవాది సయ్యద్ ఫసియుద్దీన్ ఎన్నికయ్యారు. జాయింట్ సెక్రెటరీగా ఎన్నికైన సయ్యద్ ఫసియుద్దీన్ కు జిల్లా న్యాయమూర్తి డి. రాజేష్ బాబు బుధవారం నియామక పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా ఫసియుద్దీన్ మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్య తలను సమర్థవంతంగా నిర్వహిస్తూ,న్యాయవాదులకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారం, అభ్యున్నతికి పాటు పడతానని, తనకు బాధ్యతలు అప్పగించిన నూతన కార్యవర్గ అధ్యక్షులకు, న్యాయవాదులకు కృతజ్ఞతలు తెలిపారు.

## సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం

మోమిన్ పెట్ ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి )

మోమిణపేట మండల కేంద్రం గ్రామంలో ఈ రోజు ప్రభుత్వం చేపట్టిన సన బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం పలు గ్రామాలు చక్రంపల్లి మోమిన్ పెట్ దేవరంపల్లి కేసారం గ్రామాలలో మార్కెట్ కమిట చైర్మన్ మహేందర్ రెడ్డి అన్న సుభాష్ అన్న ఏరాజ్ పాషా అన్న సురేందర్ అన్న ఏజాజ్ పటేల్ సోషల్ మీడియా కన్వినియర్ షానవాజ్ చంద్రన్న ఎంపీడీఓ డిప్యూటి యం ఆర్ ఓ రెవిన్యూ ఇన్స్పెక్టర్స్ విల్లజి సెక్రెటరీ గ్రామ కాంగ్రెస్ పార్టీ కమిటీ మెంబర్స్ గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొనరు.

## సన్న బియ్యం నిరుపేదలకు వరం వట్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల లక్ష్మి శేషారెడ్డి

అల్లాదుర్గం ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి)


సన్న బియ్యం పేద ప్రజలకు వరమని వట్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల లక్ష్మీ శేషారెడ్డి అన్నారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం పేదలకు రేషన్ షాపుల్లో పంపిణీ చేస్తున్న సన్న బియ్యం పథకాన్ని అల్లాదుర్గంలోని మురాడి వెంకటేశం రేషన్ దుకాణంలో ఆమె ప్రారంభించారు. సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజలకు సన్న బియ్యం అందించాలని ధ్యేయంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారని నిరుపేదలు ఈ పథకాన్ని సద్వినియోగం పరుచుకోవాలని కోరారు. పేద ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొప్పుల శేషారెడ్డి, రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, నాయకులు బాల కిషన్, నరసింహారెడ్డి, చంద్రశేఖర్, బాల్రాజ్, శశిధర్ రెడ్డి, ప్రభు, శ్రీనివాస్, సదానందం, శ్రీశైలం, జైపాల్,



రేషన్ డీలర్ లు బ్రహ్మం, సంగప్ప, మద్దూర్ ఈశ్వరమ్మ, నాగయ్య తదితరులు ఉన్నారు.

## సీతారాముల కళ్యాణానికి ఎమ్మెల్యే గాంధీని ఆహ్వానించిన

### – కృషి నగర్ బి బ్లాక్ కమిటీ సభ్యులు.



శేరిలింగంపల్లి, ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి)

సీతారాముల కళ్యాణ మహోత్సవానికి ఎమ్మెల్యే అరికపూడి గాంధీని కృషినగర్ బి బ్లాక్ కమిటీ సభ్యులు బుధవారం రోజున తన నివాసంలో కలిసి ఆహ్వానించారు.మరియు మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ కూడా ఆహ్వానం అందించారు. స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని ఆకాక్షించారు.కాలనీలో మొదటి సారిగా స్వామి వారి కళ్యాణం నిర్వహింస్తున్నామని కమిటీ సభ్యులు తెలియజేశారు. ఉదయం 6 గం నుండి పూజ కార్యక్రమాలు చేపడుతున్నామని, అలాగే మధ్యాహ్నం 12 గంటలకి అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కాలనీ వాసులు పిలుపునిచ్చారు. ఆహ్వానించినా వారిలో బి బ్లాక్ సభ్యులు అధ్యక్షులు గున్నాల అనిల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సిద్దన్నగారి యాదవరెడ్డి, కార్య నిర్వహణ కార్యదర్శి వెంకట్ రాములు, ఉపాధ్యక్షులు సాయి రెడ్డి, సురేష్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ పరమేష్, కోశాధికారి శరత్ కుమార్, మాల కొండయ్య, పవన్ కుమార్, సంతోష్ కుమార్, ఆదినారాయణ, శ్రీనివాసులు, గోపాలకృష్ణ, ఉదయ్, హరి కృష్ణ, కిరణ్ , వికాస్ జి తదితరులు పాల్గొన్నారు.

## ఈ గ్రామములో నో సిగ్నల్స్ సెల్ ఫోన్లతో నిరసన తెలుపుతున్న గ్రామస్తులు

తాండూర్ ఏప్రిల్ 2 ప్రజా జ్యోతి :-

ఆధునిక టెక్నాలజీ అందుబాటులోకి వచ్చినప్పటికీ ఈ గ్రామంలో మాత్రం నో సిగ్నల్స్ తో వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు. తాండూర్ మండలం ఉదండాపూర్ గ్రామంలో ఇంటికో సెల్ ఫోన్ వాడుతున్నప్పటికీ సిగ్నల్స్ అందక పోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని ఆ గ్రామానికి చెందిన ప్రజలు చెప్తున్నారు. ఏ విధమైన సమాచారం రావాలన్న కూడ ఎంతో ఇబ్బంది పడక తప్పడం లేదంటున్నారు. అత్యధిక పరిజ్ఞానం కల్గిన నేటి రోజుల్లో కూడ మా గ్రామం మాత్రం సెల్ ఫోన్ నెట్వర్క్ సమస్యతో సతమతమవుతున్నామని చెప్తున్నారు. అనేక విధాలుగా ప్రయత్నం చేయడం కోసం ఎయిర్టెల్, బిఎస్ఎన్ఎల్, జియో ఏ కంపెనీకి చెందిన సిమ్ కార్డులు వాడిన కూడ ఫలితం లేదని వాపోతున్నారు. ప్రతి నెల చేసుకునే రీఛార్జిల డబ్బులతో కంపెనీలు లబ్ధి పొందుతున్నాయి కానీ ఆ సమస్య నుండి బయట పడడం లేదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బుధవారం రోజు సెల్ఫోన్ సిగ్నల్స్ రాకపోవడంతో సెల్ఫోన్లను పైకెత్తి నిరసన తెలుపుతున్న దృశ్యం కనిపిస్తుంది. బంధువులు ఇతర ప్రాంతాలలో నివాసముండే కుటుంబ సభ్యులు తగిన సమాచారం అందకపోవడంతో



ఎంతోమంది ఇబ్బందులకు గురికాక తప్పడం లేదని చెప్తున్నారు. సమాచారా లోపంతోనే ఇంకెన్నాళ్లు ఇబ్బందులు పడాల్సి వస్తుందోనని గ్రామానికి చెందిన ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు ఉద్యోగ అవకాశాలతో ఇతర ఏ సమస్యపై అవసరాలు వచ్చిన సమీపంలోని పట్టణానికి వెళ్లక తప్పడం లేదంటూ చెప్తున్నారు. దూర ప్రాంతాలకు చెందిన బంధువులతో సెల్ఫోన్లో మాట్లాడాలంటే మేడలు ఎక్కాలని చెబుతున్నారు.

## పేదవాడి సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### – ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్ చెరు/ప్రజాజ్యోతి

పేదవాడి సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తున్నాదని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని రెండవ వార్డులో ఏర్పాటు చేసిన పౌర సరఫరాల దుకాణంలో రేషన్ కార్డు లబ్దిదారులకు ఉచిత సన్న బియ్యంపంపిణీ కార్యక్రమాన్ని బుధవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న ఈ సదవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చించి సన్నబియ్యం కొనుగోలు చేసి నిరుపేదలకు అందిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ పాండురంగారెడ్డి, వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్, అమీన్ పూర్ మాజీ ఎంపీపీ దేవానంద్, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మహిళ శివం లభ్యం ఘటన స్థలాన్ని పరిశీలించిన తాండూరు డిఎస్పి

తాండూర్ ఏప్రిల్ 2 ప్రజా జ్యోతి:-

వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండల కేంద్రం సమీపంలో గల కోటపల్లి ప్రాజెక్టుకు సంబంధించిన ఓ కాలువలో ఒక గుర్తు తెలియని మహిళ శవం లభించిందని తాండూరు పట్టణ సీఐ సంతోష్ కుమార్ ఒక ప్రకటనలో వెల్లడించారు. మహిళా శవం లభ్యం కావడంతో తాండూర్ డిఎస్పి బాలకృష్ణా రెడ్డి, రూరల్ సీఐ నాగేష్, తాండూర్ పట్టణ సిఐ సంతోష్ కుమార్ ఘటన స్థలానికి చేరుకొని మహిళ శవం దగ్గర ప్రాంతాన్ని పరిశీలించినట్లు చెప్పారు. శవాన్ని గుర్తించేందుకు పోలీసులు వివరాల కోసం ఆరా తీశారు. కాలినం గాయాలతో మృతి చెందిన మహిళా వయస్సు సుమారు 35 సంవత్సరాలు ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేశారు. మృతి చెందిన మహిళ మొహం పై పెట్రోల్ పోసి నిప్పుతో తగలబెట్టినట్లు పోలీసులు గుర్తించారు. మృతురాలి ఎడమ చేతి మణికట్టు పై పచ్చబొట్టుతో యశోద అనే పేరు తెలుగులో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. అదేవిధంగా ఆ మహిళ ఎరుపు రంగు జాకెట్ ,పింక్ రంగు లంగా కలిగి ఉందని చెప్పారు. శవం పక్కల ఎరుపు,



పింక్ రంగు గల పూల చీర శవానికి సమీపములో ఉన్నట్లు గుర్తించామని చెప్పారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మృతి చెందిన మహిళను గుర్తుపట్టగలిగితే ఈ క్రింద తెలియజేసిన ఫోన్ నెంబర్లలో పెద్దేముల్ ఎస్సై 8712670053, తాండూర్ రూరల్ సీఐ నగేష్, 8712670051 తాండూర్ డీస్పీ బాల కృష్ణారెడ్డి 8712670017, నెంబర్లకు ఫోన్ చేసి తగిన సమాచారం ఇవ్వాలని కోరారు.

## ఎమ్మెల్యే సహకారంతో అభివృద్ధి పనులు

తాండూరు ఏప్రిల్ 2 ప్రజా జ్యోతి :



తాండూరు మండలం ఉద్దండాపూర్ గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.10 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణం పనులు కొన సాగుతున్నాయని కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు గౌసోద్దీన్, నాయకులు లక్ష్మయ్య గౌడ్, మాజీ సర్పంచ్ శివరాజులు చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం మారు మూల ప్రాంతాలను సైతం అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కృషి చేయడం అభినందనీయమన్నారు. రూ 10 లక్షల రూపాయలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణం పనులు నాణ్యతతో నిర్మిస్తున్నామని చెప్పారు. తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారం ఎప్పటికి మరవలేమని స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. గ్రామంలో మరిన్ని అభివృద్ధి పనులు చేసేందుకు ఎన్ని నిధులైన విడుదల చేస్తారనే నమ్మకం మాకు ఉందని చెప్పారు. గ్రామంలో చేపట్టే అభివృద్ధి పనులకు మా గ్రామస్తుల సహకారం ఎల్లవేళలా ఉంటుందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కుర్వ గోపాల్, ఆంజనేయులు, అబ్దుల్ రహీం, అమీన్ సాబ్,సికిందర్, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర సర్కార్ బీసీ సంఘాల పోరుబాట

## – శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి):**

బీసీలకు విద్యా, ఉద్యోగ రంగాల్లో42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని దేశవ్యాప్తంగా జనగణనలో కులగణన చేపట్టాలని డిమాండ్ శేరిలింగం పల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. జంతర్ మంతర్ వేదికగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సమక్షంలో, టీపీసీసీ ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో పోరు గర్జన మహాధర్నా. రాగం నాగేందర్ యాదవ్ ఆదేశాల మేరకు పాల్గొన్న శేరిలింగంపల్లి డివిజన్ నాయకులు, కార్యకర్తలు. తెలంగాణ శేరిలింగంపల్లి మరియు తదితర జిల్లాల నుండి ఢిల్లీకి ప్రత్యేక రైల్లో తరలిన వచ్చిన 1500 మంది ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకు రాళ్లు. బీసీ బిల్లును పార్లమెంట్ లో ఆమోదించి...9వ షెడ్యూల్ లో చేర్చాలని డిమాండ్. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ...రాష్ట్రంలో స్థానిక సంస్థలతో పాటు విద్యా, ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే రెండు బిల్లులను ఇటీవల అసెంబ్లీ, కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించాయని. వీటిని పార్లమెంట్‌లో ఆమోదించి, తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర సర్కార్ తో పాటు బీసీ సంఘాల నేతలు డిమాండ్ చేస్తూ ఈ పోరు గర్జన మహా ధర్నా చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే చీఫ్ విప్ బీర్ల ఐలయ్య, సీనియర్ కాంగ్రెస్ లీడర్ మాజీ ఎంపి హన్మంత్ రావు,ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, ఎంబీసీ ఛైర్మెన్ జెరిపేటి జైపాల్, ప్రొఫెసర్ కోదండరామ్, టీపీసీసీ జనరల్ సెక్రటరీ యాదావ మహాసభ జనరల్ సెక్రటరీ ఆర్ లక్ష్మణ్ యాదవ్, బీసీ సంక్షేమ సంఘం ప్రెసిడెంట్ శ్రీనివాస్, ప్రముఖ సినీ నటుడు సుమన్, కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్, ప్రవీణ్, సీనియర్ నాయకులు కాంగ్రెస్ శేరిలింగంపల్లి కన్సిట్యూన్సీ జనరల్ సెక్రటరీ యాదా గౌడ్, రవి యాదవ్, గోపాల్ యాదవ్, గౌతమ్, సుశాంత్, రాజు తదితర జిల్లాల బీసీ సంక్షేమ సంఘం జాతీయ కమిటీ ప్రతినిధులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చింతలఘాట్ గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం



**జహీరాబాద్, ఏప్రిల్ 02( ప్రజా జ్యోతి న్యూస్ )**

నియోజకవర్గ కోహీర్ మండలంలోని చింతలఘాట్ గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మాజీ ఎంపీటీసీ మల్లన్న పటేల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతలఘాట్ సుదీర్ కుమార్, మాజీ వార్డు సభ్యుడు రవీందర్ నాయకులు, ఇక్బాల్ చాద్పాషా, విజయ్ తదితరులు పాల్గొన్నారు. గ్రామంలోని ప్రజలకు అవసరమైన నిత్యావసర సరుకులను అందించేందుకు ఈ కార్య క్రమం చేపట్టారు. గ్రామ ప్రజలు ఈ కార్యక్రమాన్ని స్వాగతిస్తూ, బాధ్యుల పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

# పేదవారికి సన్న బియ్యం పథకంలో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నూతనంగా చేపట్టిన సన్నబియ్యం పథకంలో భాగంగా చందానగర్ డివిజన్ పరిధిలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మున్సిపల్ కల్యాణ మండపంలో పేదవారికి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సన్నబియ్యం అందజేసే కార్యక్రమాన్ని రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్, ఎంబీసీ చైర్మన్ జేరిపేటి జైపాల్, కార్పొరేటర్లు మంజుల రఘునాథ్ రెడ్డి, దొడ్ల వెంకటేష్ గౌడ్, ఉప్పలపాటి శ్రీకాంత్, నార్నె శ్రీనివాసరావు, డీఎస్ఓ శ్రీనివాస్, ఏ ఎస్ ఓ పుల్లయ్య, డి ఎ గోపి కృష్ణ తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న చరిత్రాత్మక నిర్ణయంతో ప్రతి పేదవారికి పట్టెడన్నం పెట్టాలన్న ఆలోచనతో సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించడం జరిగినది అని, నిరుపేదల కడుపు నింపడమే ప్రభుత్వ ధ్యేయం అని, ఆకలితో అలంటించే పేదవాడికి సన్న బియ్యం అందించడం ద్వారా ఎంతో పుణ్యం కలుగుతుంది అని, రాష్ట్రంలోని 3 కోట్ల 10 లక్షల మందికి ఆరు కిలోల సన్నబియ్యం అందచేయడం జరుగుతుంది అని. అందుకు ఎన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చయినా ప్రభుత్వం భరిస్తుంది. ఇది చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే పథకం అని ,ఇది చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే పథకం. పేదవారి గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోవాలన్న సంకల్పంతో ఈ పథకాన్ని ప్రారంభించడం జరిగినది అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకం ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా లబ్ధిదారులకు ఉగాది పర్వదినం నుండిప్రారంభించారు. అని, ప్రభుత్వం రేషన్ దుకాణం ద్వారా పంపిణీ చేస్తున్న ఫోర్టీ ఫైడ్ బియ్యం లో ఐరన్ ,విటమిన్ బీ12, ఫోలిక్ ఆసిడ్ లు ఉన్నవి అని,ఇవి స్త్రీలకు, గర్భిణీ స్త్రీలకు, పిల్లలకు మరియు అందరికి ఆరోగ్యపరంగా మంచి పోషకాలు లభిస్తాయి.కావున ఫోర్టీ ఫైడ్ సన్న బియ్యం అందరూ తినండి ఆరోగ్యంగా ఉండండి అని పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు.పేదలు దొడ్డు బియ్యం తినలేరు. పీడీఎస్ బియ్యాన్ని మిల్లర్లు, దళారులు సైక్లింగ్ చేస్తున్నారు.ఈ నేపథ్యంలోనే ప్రతి పేదవారి ఇంట ప్రతిరోజూ పండుగ జరగాలన్న ఆలోచనతో, పేద వారి కడుపు నింపాలన్న లక్ష్యంతో సన్నబియ్యం పంపిణీ ప్రారంభించడం జరిగినది అని. ఈ గడ్డ మీద నుంచి ప్రారంభించిన పథకాన్ని పౌర సరఫరాల శాఖ ద్వారా పకడ్బందీగా అమలు చేసి పేదవారికి అండగా ఉండటం జరుగుతుంది అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.అర్హులైన నిజమైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందచేస్తాం అని,రేషన్ కార్డుల పంపిణీ అనేది నిరంతరం ప్రక్రియ అని, రేషన్ బియ్యం అవసరం లేని వారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మానవతా దృక్పథంతో తిరిగి ఇస్తే నాలుగు పేద కుటుంబాలకు అండగా నిలిచే వారు అవుతారు అని,రేషన్ బియ్యం దుర్వినియోగం కాకుండా నిజమైన లబ్ధిదారులకు అందేలా చూడలని, లబ్ధిదారుల పట్ల రేషన్ డీలర్లు సత్ప్రవర్తన కలిగి ఉంది వారి మనసును చురగొనాలని,ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు,కాలనీ వాసులు ,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ కాళికామాత చావా

## – అమ్మవారిని ఊరేగించిన విశ్వబ్రాహ్మణులు





**కొల్చారం (ప్రజాజ్యోతి):**

పాడి పంటలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురా రోగ్యాలతో, ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అమ్మవారిని వేడుకున్న ట్లు విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు మనో బ్రహ్మ శ్రీనివాస్ చారి, ఉపాధ్యక్షులు ప్రభాకర్ చారి అన్నారు.మండల కేంద్రమైన కొల్చారం లో విశ్వబ్రాహ్మణుల ఆధ్వర్యంలో శ్రీ కాళికామాత చావా కార్య క్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు ప్రతి సంవత్సరం మాదిరి గానే ఉగాది పండుగను పురస్కరించుకొని మనుమయ విశ్వబ్రాహ్మణులు పనిముట్లను శ్రీ కాళికామాత ఆలయంలో ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని గ్రామంలోని వీధుల గుండా ఊరేగించి స్థానిక కోతుల చెరువులో స్నానం ఆచరింప చేశారు. ఈ కార్యక్రమంలో పాండురంగాచారి, నరసింహ చారి, ఈశ్వర్ చారి, సిద్దయ్య చారి, బ్రహ్మచారి, శివ చారి, రాజు చారి, శంకరయ్య చారి, కరుణాకర్ చారి, శ్రీనివాస్ చారి, ఎల్లయ్య చారి,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యం: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 2(ప్రజా జ్యోతి)**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, సంఘ సభ్యులు మరియు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అదేవిధంగా ఈ నెల 6వ తేదీన పలు ప్రాంతాల్లో జరగబోయే శ్రీ రామ నవమి ఉత్సవాల వేడుకల్లో పాల్గొనాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు.

## నీటి సంపులో పడి బాలుడు మృతి



నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి ఏప్రిల్ 02:

నారాయణపేట జిల్లా మద్దూరు మండల పరిధిలోని దామగన్ పూర్ గ్రామంలో విషాదం చోటుచేసుకుంది.బుధవారం రోజు తేది: 02.04.2025 నాడు ఉదయం అందాజా 11:30 గంటల సమయం లో పేరు. ఎర్రి మానస్. వయస్సు 4స.లు. దామగన్ పూర్ గ్రామం లో తన ఇంటి దగ్గర బాలుడు ఆడుకుంటూ ప్రమాద వశాత్తు నీటి సంపులో పడిపోగా,ఇంట్లో ఉన్న తల్లి, మరియు నాయనామ్మ లు చూసి నీటిలో నుండి బాలున్ని తీసి చికిత్స గురించి మద్దూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా డాక్టర్ పరీక్షించగా బాలుడు అప్పటికే చనిపోయినట్లు తెలిపారు. బాలుని తండ్రి ఎర్రి మహిపాల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేపడతామని ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు.

## ప్రశాంతంగా ముగిసిన 'పది' పరీక్షలు

– పదోతరగతి వార్షిక పరీక్షలు బుధవారం



నర్వ ఏప్రిల్ 02 ప్రజా జ్యోతి :

పదోతరగతి వార్షిక పరీక్షలు నర్వ మండలంలో బుధవారం ప్రశాంతంగా ముగిశాయి. చివరిరోజు నిర్వహించిన సాంఘికశాస్త్రం పరీక్షకు 444 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా వంద శాతం హాజరైన పరీక్షలు రాశారు. పరీక్షా కేంద్రాలను ఫ్లయింగ్ స్క్వాడ్స్, సిబ్బంది కస్టోడియన్ అధికారులు, మంది ఇన్విజిలేటర్లు, చీఫ్ సూపరింటెండెంట్లు,డిపార్ట్మెంట్ అధికారులు 32 మంది పర్యవేక్షించారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు ఏర్పడ కుండా చర్యలు తీసుకున్న అధికారులు,సిబ్బందిని మండల విద్యా శాఖ జిల్లా అధికారి రామకృష్ణ అభినందించారు. వందశాతం హాజరు నర్వ మండలంలో పదోతరగతి పరీక్షలకు వందశాతం విద్యార్థులు హాజరైనట్లు నర్వ పరీక్షాకేంద్రం ఇన్చార్జి రామకృష్ణ తెలిపారు. మొత్తం 444 మంది విద్యార్థులు పరీక్షలు రాసినట్లు పేర్కొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభం

మోమిన్పేట్ ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి )

ఈ రోజు టేకుల పల్లి గ్రామం మోమిన్ పెట్ మండలం లో రాష్ట్ర శాసన సభపతి గారి ఆదేశాల మేరకు షాపు లోని రేషన్ కార్డు లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మహేందర్ చారి.గ్రామ పంచాయతీ కార్యదర్శి మాధవి.మండల మైనార్టీ సెల్ ఉప అధ్యక్షులు నాజిం జిల్లా యువజన కాంగ్రెస్ సంయుక్త కార్యదర్శి పురుషోత్తం రెడ్డి మాజీ సర్పంచ్ పరమయ్య మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్ శ్రీకాంత్ మాజీ మెంబర్ వెంకట్ యస్ టి సెల్ వైస్ ప్రెసిడెంట్ పాండు మాజీ మెంబర్ సిరాజ్ గ్రామ కాంగ్రెస్ నాయకులు మురళి ఫయాజ్ రహమత్ రమేష్ సామెల్ మోహిజ్ కాజ డీలర్స్ సుశీల శ్రీకాంత్ రెడ్డి మరియు గ్రామ ప్రజలు పాల్గొనారు టేకుల పల్లి కాంగ్రెస్ పార్టీ

# జైభీమ్, జై బాపు, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం

కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 2(ప్రజా జ్యోతి)




రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 7, 8,9 డివిజన్లలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన పాదయాత్రలో ముఖ్య అతిథులుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి, కుత్బుల్లాపూర్ కోఆర్డినేటర్ ఉజ్మా షాకీర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ జై బాబు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గొప్ప కార్యక్రమం అని, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి ప్రజల వద్దకు వెళ్లి స్వాతంత్ర పోరాటంలో కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు స్వాతంత్రం వచ్చిన తరువాత దేశంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని. అదేవిధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలకు అందించిన అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరవేసే విధంగా, అదే విధంగా దేశంలో బిజెపి ప్రభుత్వం ఏ విధంగా రాజ్యాంగాన్ని అవమానిస్తూ కించపరుస్తూ వ్యవస్థలన్నింటిని నిర్వీర్యం చేస్తూ, అప్రజాస్వామిక నిర్ణయాలు తీసు కుంటున్న బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని, ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఈ కార్యక్రమంలో పాల్గొని పార్టీ ఇచ్చిన ఆదేశాలను అమలు చేయాలని అన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు పని చేయాలని కార్యక్రమాల ద్వారా ప్రజలకు ప్రభుత్వానికి మధ్య ఉన్న దూరాన్ని తగ్గిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి మనం చేసిన పనులను ప్రజలకు వివరించడానికి ఉపయోగపడుతుందని, తద్వారా రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నగేష్ చారి, మాజీ కార్పొరేటర్ చిట్ల దివాకర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ జీవన్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కడియాల ఇందిర, మధుసూదన్ రెడ్డి, సురేష్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, చౌదరి, ప్రవీణ్, కుమార్ యాదవ్, సురేష్ యాదవ్, జగన్ యాదవ్, శ్రీశైలం యాదవ్, రవి, నాని, వర్మ రాజు, రమేష్, మల్లికార్జున్, గంగాధర్, శ్రీనివాస్, విష్ణు, చిరంజీవి, వాసు, వీరబాబు, రఫాత్, హరియా నాయక్, రాజేందర్, రామ్ చందర్ నాయక్, సాయి, లోకనద్, మురళి కృష్ణ, అరవింద్, తిరుపతి రెడ్డి, రాజి రెడ్డి, మధు, భూపతి కుమార్, కోటేశ్వర్, రాధా, నవ్య, సురేందర్ రెడ్డి, రవీందర్, హరి బాబు, రఘు, సురేష్, చిన్న కుమార్ యాదవ్, శ్రీనివాస్, బాలాజీ, శ్రీ రామ్ రెడ్డి, తులసి దాస్, మౌళీశ్వర్, శ్రీనివాస్, నారాయణ రెడ్డి, రుత్విక్, చింకు, నాగరాజు, జ్యోతి, విజయ్, మురళి, రామ, లక్ష్మణ్, హరీష్, గౌస్, శరత్, యశోద, గిరిజ కుమారి, హేమ రెడ్డి, సునీత, నగిన, కరుణ, కోటేశ్వరి పాల్గొన్నారు.

# సర్దార్ పాపన్న గౌడ్ ఆశయ సాధనకు కృషి చేయాలి

– టీపీసీసీ సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్

చేవెళ్ల ఏప్రిల్ 02(ప్రజా జ్యోతి):



సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ హాస్య సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిసిసి సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో పాపన్న గౌడ్ మహారాజ్ 315వ వర్ధంతిని పురస్కరించుకుని సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహానికి పిసిసి సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ సీనియర్ నాయకులు ప్రకాష్ గౌడ్తో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రాంత బహుజన వీరుడు ఔరంగజేబును ఓడించి గోల్కొండ కోటను జయించిన ధీరుడు సర్వాయిపాపన్న అని అన్నారు. బహుజన ఆత్మగౌరవానికి ధీరత్వానికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ప్రతీకగా నిలిచారని సబండ వర్గాలకు రాజకీయ సామాజిక సమానత్వం కోసం పాపన్న చేసిన కృషి చరిత్రలో నిలిచి పోయిందన్నారు. బహుజనులంతా ఏకమై పోరాడితేనే రాజ్యాధికారం సాధించవచ్చున్నారు. పాపన్న గౌడ్ జీవితాన్ని నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్, చేవెళ్ల మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బాలయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జనార్ధన్, యువ నాయకులు సాయికిరణ్ గౌడ్, సాయి వంశి గౌడ్, అంజన్ గౌడ్, నర్సింలు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములన్నీ ప్రజల భూములే..

జగదేవపూర్: ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి)



హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల పైన మాట్లాడిన డిప్యూటీ సీఎం బట్టివిక్రమార్క మాటలను వెనక్కి తీసుకోవాలని బిఎస్పి జిల్లా నవీన్ అన్నారు. బుధవారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ డా"బాబా సాహెబ్ అంబెడ్కర్ నుండి మాన్యవార్ కాన్సిరాం వరకు పోరాట నినాదం ప్రభుత్వం దగ్గర ఉన్న భూములు ఆస్తులు అన్ని బహుజన శ్రామిక వర్గాలకు చెందిన పేద పీడిత ప్రజలవేనని తెలిపారు. ప్రభుత్వం అంటే ఎదో కార్పొరేట్ వ్యవస్థ కాదు అని అన్నారు. సెంట్రల్ యూనివర్సిటీ లో చదువుతున్న ఎంతో మంది బీసీ,ఎస్సీ,ఎస్టీ మైనారిటీ విద్యార్థులను అక్కడ ఉన్న 400ఎకరాల ప్రకృతిని నాశనం చేస్తే రాబోయే తరాలకు ద్రోహం చేసిన వాళ్లుగా చరిత్రలో మిగిలిపోతారు. గత ప్రభుత్వం కూడా ఇలాగే ఉస్మానియా యూనివర్సిటీ భూములను లాక్కునే ప్రయత్నం చేసి అధికారానికి దూరమైందన్నారు. 400ఎకరాల యూని వర్సిటీ భూముల విషయంలో ఎన్ని వివాదాలు జరుగుతుంటే సీఎం రేవంత్ రెడ్డి మౌనం వెనకాల డిప్యూటీ సీఎం ముందుకు రావడానికి కారణం రాజకీయ చదరంగంలో భాగమేనని అన్నారు.

## బడుగు బలహీన వర్గాల ప్రజలను ఐక్యం చేసి స్వాతంత్రం కోసం పోరాడిన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

- టీజీఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి
- కలెక్టరేట్లో సర్వాయి పాపన్న గౌడ్ 315 వ వర్ధంతి
- బడుగు బలహీన వర్గాల కోసం పోరాడిన మహానీయుడు సర్దార్ సర్వాయి పాపన్న
- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

సంగారెడ్డి , ఏప్రిల్ 2 ,ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-

మొగులాయి నిరంకుశ పాలనపై బడుగు బలహీన వర్గాల ప్రజలను ఐక్యం చేసి పోరాడిన మహానీయుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ అని టీజీఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు. బుధవారం సంగారెడ్డి కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధ్యక్షతన బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జరిగిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ 315 వ, వర్ధంతి కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విపరీతమైన పన్నుల భారం సామాన్యులపై మోపుతో విరంకుశ పాలన సాగించిన పాలకులపై బడుగు బలహీన వర్గాల ప్రజలను ఏకం చేసి సైన్యం ను ఏర్పాటు చేసి మొగల్ సామ్రాజ్యం పై ఎదురు తిరిగి తన ప్రాంతానికి స్వతంత్రం తెచ్చుకున్న ఘనత సర్దార్ సర్వాయి పాపన్న ది అని నిర్మల జగ్గారెడ్డి అన్నారు. సామాన్య ప్రజల సంక్షేమం కోసం పాటుపడిన మహానీయుడు అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్నను ఆదర్శంగా తీసుకొని నేటి యువత సమాజంలో జరుగుతున్న అవినీతి ఆక్రమాలపై పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ సామాన్య ప్రజలపై మొగల్ సైనికుల మొగల్ పాలకుల అరాచకాలను నిరసిస్తూ సామాన్య ప్రజలను ఏకం చేసి తిరుగుబాటు చేసి తన ప్రాంతానికి స్వాతంత్రాన్ని ప్రకటించుకున్న మహానీయుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని జిల్లా



కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. బడుగు బలహీన వర్గాలలో జన్మించిన సర్దార్ సర్వాయి పాపన్న తన జీవితాన్ని బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం పణంగా పెట్టి మొగల్ సైనికులపై తిరుగుబాటు చేశారన్నారు. అలాంటి మహానేతను స్మరించుకోవడం గర్వించదగ్గ విషయమన్నారు ప్రభుత్వం సర్దార్ సర్వాయి పాపన్న జయంతి, వర్ధంతి, మహానీయుల వేడుకలను అధికారికంగా నిర్వహిస్తూ భవిష్యత్తు తరాలకు ఇలాంటి మహానీయుల చరిత్రను తెలియజేయడానికి కృషి చేస్తున్నదన్నారు. ఇలాంటి మహనీయుల చరిత్రను భవిష్యత్ తరాలకు తెలియజేయడం వల్ల భవిషత్ తరాల చిన్నారులకు మన దేశ సంస్కృతి సంప్రదాయాలు స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయుల చరిత్రను తెలుసుకున్న గలుగుతారని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా గౌడ కులస్తుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన వివిధ సంక్షేమ కార్యక్రమాలను కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ పద్మజ రాణి, జిల్లా బిసి సంక్షేమఅధికారి జగదీష్, వివిధ సంఘాల నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమాలు



కుల్కచర్ల మండలం ఏప్రిల్ 2 ప్రజా జ్యోతి

కుల్కచర్ల మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ,"సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ "విగ్రహం దగ్గర నివాళులు అర్పించడం జరిగింది అలాగే,"బిసి వర్గీకరణ బిల్లు" పార్లమెంటు లో అమలు పరిచాలని కులకచర్ల మండలగౌడ సంఘం డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గౌడ సంఘం మండల అధ్యక్షులు మాలే కృష్ణయ్య గౌడ్ ప్రధాన కార్యదర్శి రాములు గౌడ్ మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య గౌడ్ మాలే నారాయణ గౌడ్ మాలే వెంకటయ్య గౌడ్ దళిత సంఘాల నాయకులు నాగని వెంకట్రాములు విజయ్ గౌడ్ కుమార్ గౌడ్ రామచంద్రయ్య గౌడ్ అమృతయ్యా గౌడ్ అశోక్ గౌడ్ వెంకటేష్ గౌడ్ పెంటయ్య గౌడ్ వెంకటయ్య గౌడ్ గౌడ సంఘము నాయకులు పాల్గొన్నారు.

## ఊపిరి ఉన్నంత వరకు నిరుపేదలకు సహాయం చేస్తా

-మాజీ ఎమ్మెల్సీ ఫరూఖ్ హుస్సేన్





రాయపోల్ ఏప్రిల్ 2 ప్రజా జ్యోతి

ఊపిరి ఉన్నంత వరకు నిరుపేద ప్రజలకు సహాయం చేస్తానని మాజీ ఎమ్మెల్సీ ఫరూఖ్ హుస్సేన్ అన్నారు.బుధవారం ఇటీవల మరణించిన రాయపోల్ మండల కేంద్రానికి చెందిన షాదుల్ల, తిమ్మక్ పల్లి గ్రామానికి చెందిన అబ్దుల్లా కుటుంబాలను పరామర్శించి నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాల్లో పదవి ఉన్నా లేకున్నా ప్రజా జీవితంలో నిత్యం ప్రజల మధ్యలోనే ఉంటేనే సంతోషంగా ఉంటుందని ఆయన అన్నారు. ఏది ఏమైనా ఆత్మహత్యలు చేసుకోవడం సరికాదన్నారు. ఆత్మహత్యల వల్ల వాళ్ళ కుటుంబాలు అగం అయితయని ఇలాంటి సంఘటనలు చాలా బాధాకరం. కాబట్టి ఎవ్వరు కూడా మనోధైర్యం చెదిరిపోకుండా ధైర్యంతో సంసారంలో ఒడిదుడుకులు ఎదుర్కొని కుటుంబ సభ్యులతో సంతోషంగా ఉండాలని ఆయన అన్నారు. నా జీవితం మొత్తం ప్రజాసేవకు అంకితం చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ సభ్యులు పర్వేజ్, బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర నాయకులు అనుమాండ్ల రాజిరెడ్డి, నాయకులు ఇప్ప దయాకర్, చింతకింది మంజూరు, ఇషక్, యూసఫ్, పరశురాములు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దోళ్ల బియ్యం పేదలకు పంపిణీ చేయడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే సాధ్యం




- టి జి ఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి
- సంగారెడ్డి 28వ వార్డులో సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిన టిజిఐఐసి చైర్మన్, జిల్లా కలెక్టర్
- జిల్లాలో అన్ని రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ

సంగారెడ్డి, ఏప్రిల్ 2, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-

రేషన్ కార్డు ఉన్న నిరుపేదలందరికీ ధనవంతులు తినే నాణ్యమైన సన్న రకం బియ్యం అందించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందని టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తో కలిసి సంగారెడ్డి పట్టణంలోని 28వ వార్డులోని చౌక ధరల దుకాణంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. రేషన్ దుకాణాలలో గత ప్రభుత్వంలో నాసిరకం బియ్యం సరఫరా కావడంతో ప్రజలు ఎవరు ఆ బియ్యం తినకపోవడంతో రీసైక్లింగ్ జరగడం లేదా దళారుల ద్వారా ఇతర ప్రాంతాలకు తరలి వెళ్లడం జరుగుతుందన్న విషయాన్ని గ్రహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో రేషన్ కార్డుదారులందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం రైతులకు సన్న రకం ధాన్యానికి రాష్ట్రంలో రైతుల వద్ద క్వింటాల్కు రూ 500 రూపాయలు బోనస్ గా



అధికంగా చెల్లించి ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు. కొనుగోలు చేసిన సన్నరకం దాన్యం ను మరాడించి సన్న రకం ఎఫ్ ఆర్ కె బియ్యాన్ని రాష్ట్రంలో రేషన్ కార్డులు ఉన్న నిరుపేదలకు ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున పంపిణీ నీ ముఖ్యమంత్రి ఉగాది రోజున ప్రారంభించారన్నారు. రేషన్ దుకాణంలో సన్న రకం బియ్యం పంపిణీ చేయడం వల్ల నిరుపేదలకు పౌష్టికాలతో కూడిన నాణ్యమైన సన్న బియ్యం అందుతాయి అన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పథకాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలోని 846 రేషన్ దుకాణాల ద్వారా 3 లక్షల 78 వేల రేషన్ కార్డులకు చెందిన 12 లక్షల పైగా లబ్ధిదారులకు ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. రేషన్ దుకాణాల ద్వారా సరఫరా చేస్తే సన్నబియ్యం లో పౌష్టికాలతో కూడిన (ఎఫ్ ఆర్ కె) బియ్యం సరఫరా చేస్తున్నట్లు తెలిపారు .సన్న బియ్యం రేషన్ దుకాణాల్లో సరఫరా చేయడం వల్ల సన్నరకం పండించే రైతులకు మద్దతు ధరకు రూ 500 రూపాయలు అదనంగా అందడంతో పాటు ప్రజలకు నాణ్యమైన సన్నారకం బియ్యం అందుతుందని కలెక్టర్ తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాధురి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోపాజి అనంత కిషన్, కూన సంతోష్, ప్రదీప్, డీలర్ శశికాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సన్నబియ్యం పథకం నిరుపేద కుటుంబాలకు భరోసా

**-మండల ప్రత్యేక అధికారి బాబు నాయక్.**



**రాయపోల్ ఏప్రిల్ 2 ప్రజా జ్యోతి**

పేద ప్రజలు మూడు పూటలా కడుపునిండా సన్న బియ్యంతో భోజనం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తుందని మండల ప్రత్యేక అధికారి బాబు నాయక్, తహసిల్దార్ శ్రీనివాస్ అన్నారు. బుధవారం రాయపోల్ మండల కేంద్రంలో సన్న బియ్యం పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా పేద ప్రజలకు కడుపునిండా అన్నం పెట్టాలని ఉద్దేశంతో సన్న బియ్యం పంపిణీ చేస్తుందని తెలిపారు. రేషన్ కార్డులో ఉన్న కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున ఏప్రిల్ మాసం నుంచి సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. గతంలో ప్రభుత్వం పంపిణీ చేసే రేషన్ బియ్యం కొంత మంది తినకుండా విక్రయిస్తున్నారని, పేద ప్రజలకు ఇచ్చే రేషన్ బియ్యం పక్కదారి పడుతున్నాయని ఉద్దేశంతో ప్రభుత్వం వాటికి బదులు సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రజలందరూ వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ భాను ప్రకాష్, డీలర్ హరిబాబు, కాంగ్రెస్ నాయకులు సత్తిగారి కిష్టారెడ్డి, జనార్దన్ రెడ్డి, దేశమంత రెడ్డి, ప్రశాంత్, రాములు, ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నవోదయ సీట్ సాధించిన కేరళ స్కూల్ విద్యార్థి



**హుస్నాబాద్, ఏప్రిల్ 02 (ప్రజా జ్యోతి):**

హుస్నాబాద్ పట్టణంలోని స్థానిక కేరళ హై స్కూల్‌కు చెందిన 5 వ తరగతి విద్యార్థి గోరంటాల హర్షవర్ధన్ హాల్ టికెట్ నెంబర్ 3589121 ఆరో తరగతిలో ప్రవేశానికి గాను చొప్ప దండి నవోదయ పాఠశాలలో సీటు సాధించడం జరిగిందని పాఠశాల చైర్మన్, ప్రిన్సిపల్ బుర్ర రాజేందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ అడ్మిషన్ కొరకు పరీక్ష 18 జనవరి 2025 జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్, ప్రిన్సిపాల్ బుర్ర రాజేందర్ సెక్రటరీ, కరస్పాండెంట్ అల్లే శైలేందర్ ఉపాధ్యాయులు శ్రీనివాస్, వెంకటేష్ తల్లిదండ్రులు అరుణ్ సీటు సాధించిన విద్యార్థిని అభినందించారు.

# ఘనగా శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మహోత్సవం

**– ప్రత్యేక పూజలు నర్వహించిన నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజి రెడ్డి**

**వెల్దుర్తి ప్రజా జ్యోతి ఏప్రిల్ 2.**



మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోని శ్రీ శ్రీ దేవి భూదేవి శ్రీ వెంకటేశ్వర స్వామి శివపార్వతుల 40వ వార్షిక మహోత్సవ కార్యక్రమానికి హాజరైన మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజి రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర దేవాలయాన్ని నిర్మించి 40 సంవత్సరాలు గడుస్తున్నటువంటి తరుణంలో ప్రతి సంవత్సరం శ్రీ వెంకటేశ్వర కళ్యాణం జరపడం ఎంతో ఆనందమని,శ్రీ వెంకటేశ్వర స్వామి నీ దర్శించడం తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని ఇలాంటి కల్యాణ మహోత్సవాలు ఎన్నో జరుపుకోవాలని ఆయన తెలియజేశారు అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఏప్రిల్ 3 గురువారం నాడు వెల్దుర్తి మండల కేంద్రంలోని జై బాబు జై భీమ్ జై సంవిధాన్ మహాత్మా గాంధీ డాక్టర్ అంబేద్కర్ గారి ఆశయాలు రాజ్యాంగ పరిరక్షణ పేరిట చైతన్య కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు కాంగ్రెస్ పార్టీ ఐక్యంగా దేశ రాజ్యాంగ పరిరక్షణ కోసం కృషి చేస్తుందని మహాత్మా గాంధీ, డాక్టర్ అంబేద్కర్, సిద్ధాంతాలను అనుసరించి సమాజ సేవలో ముందున్నారని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలకు సేవ చేసే మార్గంలో నడవాలని అన్నారు ఏప్రిల్ 3 గురువారం నాడు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరూ ఉదయం ఎనిమిది గంటల వరకు వెల్దుర్తి మండలానికి చేరుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు, తెలియజేశాడు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హనుమన్న గారి నరేందర్ రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, వెల్దుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ రెడ్డి వెల్దుర్తి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు నర్సింహారెడ్డి, ఫిషర్మెన్ కార్యదర్శి తలారి మల్లేశం, జగ్గా శంకర్ గౌడ్, సొసైటీ డైరెక్టర్ కిష్టగౌడ్, నాల చెరువు శేఖ గౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్మి రీ శెట్టి నంబూద్రి గుప్తా, కాంగ్రెస్ పార్టీ మహిళా కార్యకర్త కొత్త ముక్తాబాయి, అయ్యప్ప గారి శ్రీనివాస్, జగ్గ అశోక్, పాల్గొన్నారు

# రిజర్వేషన్లు ఎత్తివేయడానికి కేంద్రం కుట్ర దళిత,బహుజనులకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

**– దళితులకు ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ ద్వారా నిధులు కేటాయింపు**

**– హిందుత్వ ముసుగులో బిజెపి రాజకీయం**

**– ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం, మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి**

**జగదేవపూర్: ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి)**



రిజర్వేషన్లను ఎత్తివేయడానికి కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తుందని, కేంద్ర ప్రభుత్వ కుట్రను గ్రామ గ్రామాన తిప్పి కొట్టడానికి సిద్ధంగా ఉండాలని ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి అన్నారు. బుధవారం జగదేవపూర్ మండలంలోని నిర్మల్ నగర్‌లో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంను నిర్వహించారు. ముందుగా బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం గ్రామంలో ర్యాలీని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం దళిత బడుగులకు పెద్దపీట వేస్తుందని పేర్కొన్నారు. దళిత బడుగులను ఆదుకోవడానికి గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు, అసైన్డ్ భూములు, ఎద్దుల బండ్లు పంపిణీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. దళితుడుని జాతీయ అధ్యక్షుడిగా యమించడం కాంగ్రెస్ పార్టీకే సాధ్యమైందని తెలిపారు. పార్లమెంటులో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను అవమానించిన మోడీని దళిత సమాజం క్షమించదని పేర్కొన్నారు. రాజ్యాంగం ను పరిరక్షించుకోవడంతోపాటు, దేశంలో రిజర్వేషన్లను ఎత్తివేసేందుకు కుట్ర పన్నుతున్న బిజెపికి తగిన బుద్ధి చెప్పాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సున్నితమైన ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42 శాతం, ఎస్సీలకు 18 శాతం రిజర్వేషన్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. హిందుత్వ ఎజెండాను ముందు పెట్టి దేవుడిని జెండాలో పెట్టి బిజెపి నాయకులు రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు కేటాయించి దళితులను ఆదుకుంటామని చెప్పారు. వందలాది ప్రైవేట్ యూనివర్సిటీ లు తీసుకు వచ్చి పేదలను గత ప్రభుత్వంలో ఉన్న కేసీఆర్ చదువులకు దూరం చేశారని మండిపడ్డారు. నేడు చదువు వ్యాపారంగా మారిందని దుయ్యబట్టారు. తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను తీసుకు వచ్చి ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఉచితంగా విద్యను అందించే సదుద్దేశంతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. పేదలను ఆదుకోవడానికి సన్న బియ్యం, త్వరలో పెన్షన్‌ల పెంపుదల, ఇందిరమ్మ ఇండ్ల వంటి పథకాలను అందిస్తున్నట్లు చెప్పారు. రాజీవ్ యువ వికాసం ద్వారా యువకులు ఆర్థికంగా నిలదొక్కుకునే విధంగా సబ్సిడీపై రుణాలను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఏఎంసీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, గజ్వేల్ ఏఎంసీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మహేందర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, ధర్మారం మల్లేశం, బత్తుల క్రాంతి, అజీజ్, రాజేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఆర్యవైశ్యులు రాజకీయంగా రాణించాలి ఆర్యవైశ్య కార్పోరేషన్ చైర్మన్ కాల్వ సుజాత

**జగదేవపూర్: ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి)**



ఆర్యవైశ్యులు రాజకీయంగా రాణించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్యవైశ్యుల అభివృద్ధికి కృషి చేస్తుందని ఆర్యవైశ్య కార్పోరేషన్ చైర్మన్ కాల్వ సుజాత అన్నారు. బుధవారం జగదేవపూర్ మండల ఆర్యవైశ్య నూతనంగా కమిటీ ప్రమాణ స్వీకారం కార్యక్రమం ఎస్వీ ఫంక్షన్‌లో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఆర్యవైశ్య కార్పోరేషన్ చైర్మన్ కాల్వ సుజాత, డిసిసి అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్యవైశ్యుల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. రాజకీయంగా ఆర్థికంగా రాణించాలని కోరారు. సమాజ సేవలో ఆర్యవైశ్యులు ముందుంటారని పేర్కొన్నారు. నూతన మండల కమిటీ సామాజిక కార్యక్రమాలలో ముందు ఉండాలని కోరారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు, ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు గుబ్బ శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షుడు చిగుల్లపల్లి వెంకటేశం, మహిళా విభాగం అధ్యక్షురాలు అమర నాగజ్యోతి, యువజన విభాగం అధ్యక్షుడు రామకృష్ణ, సేవాదళ్ విభాగం అధ్యక్షుడు రాచర్ల లక్ష్మణ్, చంద్రశేఖర్, సత్యం, మహేందర్, వెంకటేశ్, కిరణ్, రంగయ్య, భూమయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 14 వరకు రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల గడువు పొడిగింపు

**– రాజీవ్ యువ వికాసం పథకంపై ఎంపీడీవోలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) సంచిత్ గంగ్వార్**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఏప్రిల్ 02:**

రాజీవ్ యువ వికాసం పథకం క్రింద దరఖాస్తు చేసుకునేందుకు ఏప్రిల్ 14 వరకు గడువు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) సంచిత్ గంగ్వార్ తెలిపారు.బుధవారం ఎంపీడీవో, తహసీల్దార్ లతో నిర్వహించిన టెలీ కాన్ఫరెన్స్లో ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువతపై పెద్ద మొత్తంలో ప్రభుత్వం నిధులు ఖర్చు చేస్తూ రాజీవ్ యువ వికాసం పదకాన్ని ప్రవేశ పెట్టిందని అన్నారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనారిటీ యువకులకు సంబంధిత కార్పొరేషన్ల ద్వారా 100 శాతం సబ్సిడీ పై 50 వేల యూనిట్, లక్ష రూపాయల యూనిట్ 90 శాతం సబ్సిడీతో,రెండు లక్షల రూపాయల యూనిట్ 80 శాతం,4 లక్షల వరకు 70%. సబ్సిడీ యూనిట్ లను యువకులు ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వ సహకారం అందిస్తుందని అన్నారు. చిన్న నీటి పారుదల రంగంలో యూనిట్ ఏర్పాటు చేసుకునే వారికి 200 శాతం సబ్సిడి,ప్రత్యేకంగా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకం పొందందకు గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయ పరిమితి లక్షా 50 వేల రూపాయల లోపు, పట్టణ ప్రాంతాలలో రెండు లక్షల రూపాయల లోపు ఉండాలని,తెల్ల రేషన్ కార్డులో దరఖాస్తుదారుని వీరు లేని పక్షంలో మాత్రమే ఆదాయ సర్టిఫికెట్ సమర్పించాలని అదనపు కలెక్టర్ తెలిపారు.వ్యవసాయేతర పథకాలకు అభ్యర్థుల వయస్సు 21 నుంచి 55 మధ్యలో ఉండాలని, వ్యవసాయ అనుబంధ రంగాల యూనిట్ల ఏర్పాటు దారులకు 60 సంవత్సరాల వరకు సడా లింపు ఇవ్వడం జరిగిందని తెలిపారు. అభ్యర్థులు తమ ఆధార్ కార్డు, రేషన్ కార్డు లేదా ఆదాయ ధృవీకరణ పత్రం,కుల ధృవీకరణ,రవాణా రంగ పథకాలకు శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్ వ్యవసాయ పథకాలకు పట్టాదారు పాస్ పుస్తకం, దివ్యాంగులు సదరం సర్టిఫికేట్, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, దుర్భల నమూనా ధ్రువీకరణ పత్రాలు ఆన్ లైన్ పోర్టల్ లో లేదా ఆఫ్ లైన్ లో కూడా దరఖాస్తు చేయాలని అన్నారు.లబ్దిదారులను ఎంపిక చేసిన తర్వాత వారికి మంజూరు పత్రాలు జారీ చేయడంతో పాటు యూనిట్ గ్రౌండింగ్, వ్యాపార నిర్వహణలో పాటించాల్సిన పై శిక్షణ కూడా అందిస్తామని. ఆసక్తిగల యువతి, యువకులు నిర్ణీత గడువులో దరఖాస్తు చేసుకోవాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. టెలికాన్ఫెరెన్స్ లో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అబ్దుల్ కలీల్, మైనారిటీ వెల్ఫేర్ అధికారి ఎంఏ రషీద్, ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మాధకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**– బాల్య వివాహాలకు పాల్పడితే కఠిన చర్యలు**

**– అమ్మాయిలు 18 సంవత్సరాలు నిండిన తర్వాతే పెళ్లి చేసుకోవాలి**

**– ఏసీపి శ్రీరామ్ ఆర్య**



**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 02 ప్రజా జ్యోతి**

విద్యార్థులు మాదకదర్వ్యాలకు దూరంగా ఉండాలని డిప్యూటీ చీఫ్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ ఎసిపి శ్రీరామ్ ఆర్య అన్నారు. రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ మరియు సెక్రటరీ ఆదేశాల మేరకు చైల్డ్ ఫ్రెండ్లీ లీగల్ సర్వీసెస్ ఫర్ చిల్డ్రన్ స్కీం పై తాడూరు మండల పరిధిలోని ఇంద్రకల్ ZPHS పాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరామ్ ఆర్య మాట్లాడుతూ 6 సంవత్సరాల నుంచి 14 సంవత్సరాల వయస్సు వచ్చేసరికి పిల్లలందరూ పాఠశాలలకు వెళ్లి చదువుకోవాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన తర్వాత అమ్మాయిలు పెళ్లి చేసుకోవాలని, బాల్యవివాహాలకు సంబంధించిన సమాచారాన్ని 1098 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి చెప్పాలని తద్వారా బాల వివాహాలు జరగకుండా చర్యలు తీసుకు వచ్చున్నారు .తద్వారా బాలికలకు రక్షణ లభిస్తుందని పోక్సో చట్టం అమ్మాయిలకు లైంగిక వేధింపుల నుంచి రక్షణ కల్పిస్తుందని అన్నారు. విద్యార్థులు గురువులు చెప్పే పాఠాలు శ్రద్ధగా విని ఉన్నత చదువులు చదువుకొని జీవితంలోఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు. ఉచిత న్యాయ సహాయం కోసం 15100 టోల్ ఫ్రీ నెంబర్కు డైల్ చేయాలన్నారు. విద్యార్థులు మాదకద్రవ్యాలకు బానిసలు కాకుండా వాటికి దూరంగా ఉండాలని, విద్యార్థులందరూ వారికి ఇష్టమైన రంగంలో ఎదిగి జీవితం లో ఉన్నతంగా జీవించాలన్నారు.ఈ కార్యక్రమంలో బాలస్వామి, శ్యామ్సుందర్, మల్లేష్, ప్రధానోపాధ్యాయుడు, మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండండి కుల్కచర్ల ఎస్సై అన్వేష్ రెడ్డి...

**కుల్కచర్ల, ఏప్రిల్ 2 ప్రజా జ్యోతి**




సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమంతంగా ఉండాలని కుల్కచర్ల ఎస్సై అన్వేష్ రెడ్డి సూచించారు. బుధవారం కులకచర్ల మండల కేంద్రంలో చౌడపూర్ కులక్చర్ల ఉమ్మడి మండలాల ప్రజలకు సైబర్ మోసాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో సెల్ఫోన్లు తీవ్రంగా చోరీ అవుతు న్నాయని ఆ వెంటనే మొబైల్ నెంబర్ లింక్ ఉండడం వల్ల అకౌంట్లో నుండి డబ్బులు మాయ మవుతున్నాయని అన్నారు. ఎవరైనా ఎప్పుడైనా మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న క్రమంలో వెంటనే సంబంధిత బ్యాంకుకు నేరుగా కానీ హెల్ప్ లైన్ ద్వారా కానీ సంప్రదించి తాత్కాలిక అకౌంట్ ని బ్లాక్ చేసుకోవాలని సూచించారు. అనవసరంగా వాట్సాప్ టెలిగ్రామ్ లింక్స్ జోలికి వెళ్లకూడదని ఆన్లైన్లో జరిగే వివిధ మోసాల గురించి మీ మీ స్నేహితులకు బంధువులకు అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. చాలామంది పోలీస్ స్టేషన్లో ఇలాంటి మోసాలకు బాధితులుగా కంప్లైంట్స్ నమోదు అవుతున్నాయని ఇలాంటి సంఘటనలు జరిగిన వెంటనే హెల్ప్ లైన్ నెంబర్ 1930కి ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా మెలగాలని చిన్న చిన్న తప్పిదాల వల్ల ఎక్కువ మొత్తంలో నష్టపోయే ప్రమాదం ఉందని వాటిని నివారించేందుకు అధికారుల సూచనలు సలహాలు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కుల్కచర్ల పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న మహాయోధుడు

**– రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రి దామోదర్ నరసింహ**

**సంగారెడ్డి, ఏప్రిల్ 2, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :–**

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారి 315 వ వర్ధంతి సందర్భంగా రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజ నర్సింహ సంగారెడ్డి లోని తన నివాసంలో పాపన్న గౌడ్ గారి చిత్రపటానికి పూలమాలలు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, జోగిపేట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ సురేందర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు సంగమేశ్వర్ గౌడ్, డాకూర్ వెంకటేష్, సామాజికవేత్త కృష్ణ గౌడ్, కాంగ్రెస్ యువ నాయకులు విశ్వం గౌడ్, బీసీ సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# చేగూర్ అంగన్వాడీ కేంద్రం-2 కు మంకాల శ్రీశైలం గారి చేయూత



**నందిగామ, ఏప్రిల్ 02(ప్రజాజ్యోతి):**

చేగూరు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం–2లో ఈ వేసవికాలంలో చిన్న పిల్లలు పడుతున్న ఇబ్బందిని గుర్తించి, స్థానిక నాయకుడు మంకాల శ్రీశైలం గారు ఈ అంగన్వాడీ కేంద్రం–2 టీచర్ శివలీల మరియు మంజుల గారికి ఫ్యాన్.ను బహుకరించారు.ఈ కార్యక్రమంలో ఆవుల శివ, గునుగుర్తి రాజశేఖర్, కావాలి భీమయ్య, ఎర్రోళ్ల ప్రవీణ్, మంగలి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సివిల్ గ్రూప్స్‌లో మెరిసిన ఆణిముత్యం

**" గ్రూప్ విజేత పూజ యాదవ్‌కు సన్మానం "**



**సంగారెడ్డి, ఏప్రిల్ 2, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :–**

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఇటీవల విడుదల చేసిన గ్రూప్ 1 సర్వీస్ ఫలితాలలో సంగారెడ్డికి చెందిన కే.పూజ యాదవ్ రాష్ట్రస్థాయిలో 26 వ జనరల్ ర్యాంక్ సాధించినందుకు, ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ సంగారెడ్డి అధ్యక్షులు , మోటివేషనల్ ట్రైనర్ కొంక రాజేశ్వర్, సంగారెడ్డి జిల్లా వీర శైవ లింగాయత్ సలహా దారులు అనిమిశెట్టి జయప్రకాష్ అభినందనలు తెలిపి బుధవారం సన్మానించారు. ఈ సందర్భంగా విశ్రాంత ఎంఈఓ అంజయ్య మాట్లాడుతూ పట్టుదలతో విద్యార్థులు చదివి నేడు చాలామంది తమ లక్ష్యాలను చేరుకుంటున్నారన్నారు. అలాగే తన కూతురైన పూజ కూడా చిన్నప్పుడు ఉంది బాగా చదివేదని గ్రూప్లో 1 ఎట్టి పరిస్థితిలో ఉద్యోగం సాధించాలని పట్టుదలతో ప్రణాళిక బద్ధంగా చదివి అనుకున్న ర్యాంకును సాధించిందని, ఇలా ర్యాంకు సాధం చడం తనకు ఎంతో ఆనందంగా ఉందని ఆయన ఆనందాన్ని వ్యక్తం చేశారు. పూజ యాదవ్ మాట్లాడుతూ ప్రణాళిక బద్ధంగా చదివి తాను అనుకున్న లక్ష్యాన్ని చేరుకున్నందుకు తనకు తల్లి దండ్రుల ప్రోత్సాహం, తాను పనిచేస్తున్న శాఖలో నిబద్ధతో పనిచేసి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుతో పాటు ఎన్నో ప్రశంసలు పొందిన నాన్నగారి స్ఫూర్తితో సమాజానికి సేవ చేయాలంటే సివిల్ సర్వీస్ లక్ష్యంగా పటిష్టమైన ప్రణాళికతో ముందుకెళ్లి ఈ విజయాన్ని సాధించినట్లు కే పూజా యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పూజా యాదవ్‌తో పాటు తండ్రిగారైన అంజయ్యకి అభినందించడం జరిగింది.

## రేషన్ షాపుల ముందు బారులు తీరిన ప్రజలు

– హయత్ నగర్‌లో క్యూలో నిలుచున్న మహిళలు



అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 02 (ప్రజా జ్యోతి)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని రేషన్ షాపుల ద్వారా నిరుపేదలకు సరఫరా చేస్తున్న సన్న బియ్యాని కి మహిళలు ఆసక్తి కనబరుస్తున్నారు. గతంలో రేషన్ షాపుల ద్వారా నిరుపేదలకు అందించే దొడ్డు బియ్యం పట్ల మహిళలు అంతగా ఆసక్తి కనబరచలేదనే చెప్పవచ్చు, ప్రతి నెల రేషన్ షాపుల్లో బియ్యాన్ని ఇచ్చినప్పటికీ మెల్లగా తీసుకోవచ్చులే అనే భావనలో మహిళలు ఉండేవారు. అందుకు కారణం ఆ బియ్యాన్ని వండుకుని తినేందుకు వారు ఇష్టపడేవారు కాదు.దోశలు ఇతరాత్రా వంటకాల్లో వాటిని ఉపయోగించుకునేవారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ నెల 1వ తేదీ నుండి రేషన్ షాపుల్లో ప్రతి లబ్ధిదారుడికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యాన్ని అందజేస్తున్నారు.ప్రతి రేషన్ షాపు సుమారుగా ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం వరకు తిరిగి సాయంత్రం ఐదు గంటల నుండి 8 గంటల వరకు రేషన్ కార్డుదారులకు బియ్యాన్ని అందజేస్తారు. ప్రస్తుతం సన్నబియ్యాన్ని ఇస్తుండడంతో రేషన్ షాపుల వేళలకు రెండు మూడు గంటల ముందు నుండే మహిళలు రేషన్ షాపుల ముందు తమ రేషన్ కార్డులను, ఖాళీ బియ్యం సంచులను క్యూలో ఉంచుకొని షాపుల ముందు పడిగాపులు కాస్తున్నారు.హయత్ నగర్‌లోని ఓ రేషన్ షాపు ముందు బుధవారం సాయంత్రం మహిళలు సన్న బియ్యం కోసం క్యూలో ఇలా నిలబడి ఉండడం కనిపించింది.

## సీఎం రేవంత్ చిత్రపటానికి పాలాభిషేకం



కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 2(ప్రజా జ్యోతి)

కోలన్ హనుమంత్ రెడ్డి కుత్బుల్లాపూర్ ఇన్‌చార్జ్ కాంగ్రెస్ పార్టీ వారి నిఘాలో, సీఎం రేవంత్ రెడ్డి ఫోటోను కైసర్ నగర్ రేషన్ షాప్ వద్ద పాలు పోసి అభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నేత సంజీవ్ రెడ్డి, 125 డివిజన్ అధ్యక్షుడు ఎమ్.డి. లయక్, మైనారిటీ అధ్యక్షుడు 125 డివిజన్ సయ్యద్ షాఫీ, మైనారిటీ విభాగం రాష్ట్ర సంయుక్త కన్వీనర్ సమీర్ ఖాన్, ఎమ్.డి.గఫ్ఫార్, అజయ్, ఎమ్.డి. ఆసిఫ్, ఎమ్.డి. అజీమ్ మరియు ఇతరులు పాల్గొన్నారు.

## హత్య కేసులో ఇద్దరికి రిమాండ్. సీఐ చంద్రశేఖర్ రెడ్డి

కల్హేర్. 2. ఏప్రిల్ ప్రజా జ్యోతి ..



సంగారెడ్డి జిల్లాలోని కల్హేర్ మండలం కొత్త చెరువు తండాకు చెందిన హరిసింగ్ (50) హత్య కేసులో ఇద్దరు ఇందుతులను నిందితులను ఆరెస్టు చేసి రిమాండ్ చేసినట్లు కంగ్టి సీఐ చంద్రశేఖ రెడ్డి తెలిపారు. ఉగాది పండగ రోజు రాత్రి హరి సింగ్ హత్య జరిగిన విధి విధానాల పై వివిధ కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు. ఆధారాలనుసేకరించి పోమ్యానాయక్ తండాకు చెందిన సీతారాంను అనే వ్యక్తిని విచారించగా గణపతి పేరు విచారణలో తెలపడం జరిగింది, ఇద్దరు హత్య మేరా ఆరోపణపై విచారణ నిమిత్తం అరెస్టు చేసి నారాయణఖేడ్ కోర్టులో హాజరు పరిచినట్లు సీఐ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు .

# కన్నుల పండుగగా వీరభద్ర స్వామి రథోత్సవం అగ్నిగుండం తొక్కిన భక్తులు

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఏప్రిల్ 02 (ప్రజా జ్యోతి):



మక్తల్ మండల కేంద్రంలోని స్థానిక యాదవ్ నగర్ కాలనీలో వెలసిన శ్రీ వీరభద్ర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా రథోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం తెల్లవారుజామున శ్రీ వీరభద్ర స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలతో పాటు అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు అగ్ని గుండం తొక్కారు. ఆలయం ఆవరణలో పలురు భక్తులు భగ మండు తున్న ఎర్రటి నిప్పుల కనికలపై శివ నామాలు స్మరిస్తూ నడుచుకుంటూ తమ భక్తి పారవశ్యాన్ని ప్రదర్శించారు. ఉదయం నుండి వందలాదిమంది భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయించి నైవేద్యాలు సమర్పించారు. సాయంత్రం వీరభద్ర స్వామివారి రథోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఆలయ అర్చకులు శివయ్య, సంతోష్‌ల ఆధ్వర్యంలో వీరభద్ర స్వామివారి విశేష పూజలు నిర్వహించారు. భక్తులు రథోత్సవాన్ని బంతిపూలతో అందంగా అలంకరించి శ్రీ వీరభద్రస్వామివారి ఉత్సవ మూర్తిని పల్లకిలో భక్తుల భజన కీర్తనల మధ్య కురువ డోలు చప్పుడులతో మహిళలు హారతులతో ఊరేగింపు నిర్వహించి తేరుపై ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రథోత్సవాన్ని లాగేందుకు భక్తులు పోటీపడ్డారు. హరహర శంకర శంభో శంకర వీరభద్ర నమో నమో అంటూ నినాదాలు చేస్తూ రథోత్సవాన్ని లాగారు. ఈ రథోత్సవ వేడుకల్లో ఆలయ అర్చకులు ఆలయ కమిటీ సభ్యులు గుంతల శివకుమార్, కల్లూరి నాగప్ప, ఈసారి నాగప్ప, శివ, రాము, ఎన్.బి నరసింహ నాయుడు భజన భక్తులు, మక్తల్ పట్టణ చుట్టుపక్కల గ్రామాల నుండి విచ్చేసిన వేలాదిమంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం పంపిణీపై రేవంత్ సర్కార్ తప్పుడు ప్రచారం

– 5కిలోలు కేంద్ర ప్రభుత్వానిదైతే 1 కిలో మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం వాటా

– బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి ఏప్రిల్ 02 (ప్రజా జ్యోతి):



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తుంది. వాడవాడల కాంగ్రెస్ నేతలు, ప్రజా ప్రతినిధులు సన్న బియ్యం పథకాన్ని ప్రారంభిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అద్భుత పథకంగా జోరుగా ప్రచారం చేసుకుంటున్న నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ మాత్రం కాంగ్రెస్ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తుందని ఓ పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా బిజెపిరాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి మాట్లాడుతూ సొమ్మొకరిది.. సోకొకరిది" అన్నట్టుగా కాంగ్రెస్ పార్టీ వ్యవహారం నడుస్తుందని, పేద ప్రజలకు ఇచ్చే 6 కిలోల బియ్యంలో 5 కిలోలు కేంద్ర ప్రభుత్వం ఇవ్వగా రాష్ట్ర ప్రభుత్వం కేవలం 1 కిలో మాత్రమే ఇస్తుందని, కరోనా సమయం నుండి కేంద్ర ప్రభుత్వమే ఐదు కిలోల బియ్యాన్ని ఉచితంగా అందిస్తుంది కానీ రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు మాత్రం అందుకు భిన్నంగా తామే పూర్తిగా భరిస్తున్నట్లు, మంత్రులు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ నాయకులు జోరుగా ప్రచారం చేసు కోవడం విడ్డూరంగా ఉందని,తెలంగాణ రాష్ట్రంలో ప్రతి సంవత్సరం రేషన్ బియ్యం పథకం కోసం కేంద్ర ప్రభుత్వం పదివేల కోట్లు ఖర్చు చేయడం అక్షర సత్యమని, కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు చెప్పే మాటలు.. చేసే పనులకు పొంతన లేకుండా రాష్ట్ర ప్రభుత్వమే పదివేల కోట్లు భరిస్తుందని బహిరంగ సభలలో చెప్పడం సిగ్గుచేటని బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి మండి పడ్డారు. అదేవిధంగా ప్రజా సంక్షేమం. అప్పులే పుట్ట లేదు, ఖజానా ఖాళీ అయింది, అని చేతులెతేసిన మీకు సన్న బియ్యానికి డబ్బులెక్కడ నుంచి వచ్చినవి అని ఈ సందర్భముగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రజాపాలన అని డబ్బా కొట్టుకుంటున్న కాంగ్రెస్ నేతలు తాము ఇచ్చిన ఎన్నికల హామీలు కళ్యాణ లక్ష్మి పథకంలో తులం బంగారం, మహిళా భరోసా కింద ప్రతి మహిళకు 2500 నగదు, 4,000/- వృధాప్య పింఛన్ ఇవ్వ లేదు, కౌలు రైతులకు 12,000/- ఇవ్వ లేదు, మహిళలకు స్కూటీలు ఇవ్వలేదు,పూర్తిగాని రైతు భరోసా, ఇలా అన్ని పథకాలు పక్కకు పెట్టి, "అత్త సొమ్ము అల్లుడు దానం "అన్న చందంగా కాంగ్రెస్ సర్కార్ ప్రచారం చేసుకుంటుందని, త్వరలోనే భారతీయ జనతా పార్టీ కాంగ్రెస్ కుట్రలను తిప్పి కొడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశ అభివృద్ధిని, ప్రజలకు జరుగుతున్న సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరిస్తామని,రాబోయే స్థానిక ఎన్నికల్లో బిజెపి సత్తా ఏంటో తెలుస్తుందని బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి అన్నారు.

# నేడు తాండూర్‌లో కేవీపీస్ విస్తృత స్థాయి సమావేశం

-తాండూర్‌కు రానున్న కెవిపిఎస్ రాష్ట్ర నాయకులు

-కేవీపీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్లయ్య

తాండూర్ ఏప్రిల్ 2 ప్రజా జ్యోతి :-



నేడు తాండూర్ పట్టణంలోని ఎంపీటీ ఫంక్షన్ హాల్ నందు (కెవిపిఎస్) కుల వివక్ష పోరాట సమితి జిల్లా విస్తృత స్థాయి సమావేశం ఉంటుందని కేవీపీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్లయ్య ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం రోజు యాలాల మండలం లక్ష్మీనారాయణపూర్ చౌరస్తా వద్ద జిల్లా విస్తృతస్థాయి సమావేశ వాల్ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల వివక్ష తను రూపుమాపడానికి ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలకు సన్నద్ధం చేయడానికి నేడు జరుగే కేవీపీఎస్ జిల్లా వర్క్ సమావేశానికి కేవీపీస్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తపెట్ల స్కైలాబ్ బాబు హాజరుకానునట్లు చెప్పారు. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్నప్పటికీ నేటికీ కుల వివక్ష అంటరానితనం కొనసాగడం బాధాకరమన్నారు. కులవివక్షతను నిర్మూలించే బాధ్యత పాలకవర్గాలదే అయినప్పటికీ కులాలను సైతం తమ ఓటు బ్యాంకుగా వాడుకొని ప్రజలు అ నుభవిస్తున్న వివక్షతను ఏమాత్రం కూడ పట్టించుకోక పోవడం బాధాకరమన్నారు. కుల వివక్షతను రూపుమాపడానికి ఆనాడు మహాత్మ జ్యోతిబా పూలే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పిలుపునిచ్చారని చెప్పారు. ఆ మహనీభావుల అడుగుజాడల్లో నడవడం కోసమే కేవీపీఎస్ ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలకు సన్నద్ధమవుతుందన్నారు. ఈ పోరాటాలలో ప్రజలు పౌర సమాజం పాల్గొని కుల వివక్షత లేని అంతిమంగా కులంలేని సమాజం వైపు ప్రయాణించాలన్నదే లక్ష్యం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ జిల్లా ఉపాధ్యక్షుడు శివకుమార్, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మైపాల్, ఎడ్ల సురేష్, కేవీపీస్ నాయకులు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న పిఏసి చైర్మన్ గాంధీ

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి):**

బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వ వర్ధంతి సందర్భంగా మియాపూర్ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కూడలి రోడ్డు వద్ద గల సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి ఎంబీసీ చైర్మన్ జేరిపేటి జైపాల్, కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్, దొడ్ల వెంకటేష్ గౌడ్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, గౌడ సోదరులతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని పూలమాల వేసి ఘన నివాళులర్పించిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం అసమానం. మొట్ట మొదటి బహుజన వీరుడు, బహుజన చక్రవర్తి, బహుజన నాయకుడు అయినా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315వ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులర్పిస్తున్నాను అని, ఆయన జీవితం ఎంతో మందికి స్ఫూర్తిదాయకం అని పీఏసీ చైర్మన్ గాంధీ కొనియాడారు. శతాబ్దాల కిందటే రాచరిక నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పేద ప్రజలను సంఘటితం చేసి రాజకీయ, సామాజిక సమానత్వమే మూల సూత్రంగా గోల్కొండ ఏలిన బహుజన చక్రవర్తి సర్వాయి పాపన్న జీవితం అసమానం అని పిఏసి చైర్మన్ గాంధీ కొనియాడారు. సామాన్యులనే సైనికులుగా మార్చి భువనగిరి కోటనే కాదు ఏకంగా గోల్కొండ కోటనే కొల్లగొట్టిన సర్వాయి పాపన్న జీవితం అందరికి ఆదర్శమని, భారత దేశాన్ని పాలించే మొఘల్ చక్రవర్తులు పాపన్న పై దాడి చేస్తే సమాన్యుల్లో స్ఫూర్తిని నింపి మొఘల్ సైన్యాన్ని ఓడించడే తప్ప పాపన్న ఎక్కడ లొంగలేదు అని పిఏసి చైర్మన్ గాంధీ అన్నారు. సమాజంలో జరిగే దురాగతాలను గమనించి గోల్కొండ కోటపై బడుగువారి జెండాను ఎగురవేయాలని నిర్ణయించి ఆ దిశగా ప్రస్థానం ప్రారంభించాడు. అయితే పాపన్నకు ఎలాంటి వారసత్వ నాయకత్వం కాని, ధనంకాని, అధికారం కాని లేవు. గెరిల్ల సైన్యాన్ని తయారు చేసి, ఆ సైన్యం ద్వారా మొగలు సైన్యం పై దాడి చేసి, తన సొంత ఊరు ఖిలాషాపూర్ ని రాజధానిగా చేసుకొని, 1675 లో సర్వాయి పేటలో తన రాజ్యాన్ని స్థాపించాడు. అతని తరపున పోరాడటానికి గెరిల్ల సైన్యాన్ని పెద్ద సంఖ్య లో ప్రజలను పెంచగల సామర్థ్యం అతని 10,000 - 12,000 విస్తృతంగా పెంచడానికి అవసరమైన సంఖ్యకి సాక్ష్యం. పాపన్న ఛత్రపతి శివాజీకి సమకాలికుడు. శివాజీ ముస్లింల పాలన అంతానికి మహారాష్ట్రలో ఎలాగైతే పోరాడాడో, పాపన్న కూడా తెలంగాణాలో మొఘల్ పాలన అంతానికి పోరాడారు. 1687 - 1724 వరకు అప్పటి మొగల్ చక్రవర్తి ఔరంగజేబు సైన్యానికి వ్యతిరేకంగా పోరాడాడు. పాపన్న ఒక్కో ప్రాంతాన్ని ఆక్రమించి విజయ దుర్గాలు నిర్మించాడు. 1678 వరకు తాటికొండ, వేముల కొండలను తన ఆధీనంలోకి తెచ్చుకొని దుర్గాలను నిర్మించాడు.ఒక సామాన్య వ్యక్తి శత్రుదుర్భేద్యమైన కోటలను వశపర్చుకోవడం అతని వ్యూహానికి నిదర్శనం. సర్వాయిపేట కోటతో మొదలుపెట్టి దాదాపు 20 కోటలను తన అధీనంలోకి తెచ్చుకున్నాడు. అతని ఆలోచనలకు బెంబేలెత్తిన భూస్వాములు, మొగలాయి తొత్తులైన నిజాములు, కుత్రులు పన్ని



సైన్యాన్ని బలహీనపర్చారు. 1700–1705 మధ్యకాలంలో ఖిలాషాపురం లో మరొక దుర్గం నిర్మించాడు. ఒక్కో మెట్టు ఎక్కుతూ దాదాపు 12 వేల సైనికులను సమకూర్చుకొని ఎన్నో కోటలను జయించి చివరకు గోల్కొండ కోటను స్వాధీనపర్చుకొని 7 నెలలపాటు అధికారం చెలాయించాడు. తెలంగాణలో మొగలాయి విస్తరణను తొలి సారిగా అడ్డుకున్నది సర్వాయి పాపన్నే. అతని సామ్రాజ్యం తాటికొండ, కొలనుపాక, చేర్యాల నుండి కరీంనగర్ జిల్లాలోని హుస్నాబాద్, హుజూరాబాద్ వరకు విస్తరించింది. పాపన్న ముస్లిం మతానికి చెందిన ఒక స్త్రీని వివాహం చేసుకున్నాడు. ఆమె భువనగిరి కోట ఫౌజ్దార్ (మిలిటరీ గవర్నర్) సోదరి. భువనగిరి కోటను రాజధానిగా చేసుకొని అతను ముప్పై సంవత్సరాలు పరిపాలించాడు. జానపద కళాకారులు తరతరాలుగా 3, 4 వందల ఏండ్లు గడిచినా, జానపద కథలలో పాపన్న చరిత్ర ఇప్పటికీ స్థానికంగా పాడతారు. జానపద, భాషా శాస్త్రాన్ని అధ్యయనం చేసిన సందర్భంలోనే చాలా సాక్ష్యాలు సేకరించ బడ్డాయి. పాపన్న ఒక సాధారణ గౌడ కుటుంబం నుండి వచ్చిన వాడు కనుక అతనికి ప్రజల కష్టనష్టాలన్నీ తెలుసు. అందుకే పాపన్న రాజ్యంలో పన్నులు లేవు. ఖజానా కొరకు అతను జమిందార్, సుబేదార్లపై తన గెరిల్ల సైన్యంతో దాడి చేయించేవాడు. పాపన్న అనేక ప్రజామోద యోగ్య మైన పనులు చేసాడు. అతని రాజ్యంలో సామజిక న్యాయం పాటిం చేవాడు. తాటి కొండలో చెక్ డాం నిర్మించాడు. అతను ఎల్లమ్మకు పరమ భక్తుడు కావున హుజూరాబాద్ లో ఎల్లమ్మ గుడి కట్టించాడు. అది రూపం మారినా నేటికీ అలానే ఉంది అని చైర్మన్ గాంధీ గారు అన్నారు. శేరిలింగంపల్లి గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు దొంతి లక్ష్మీనారాయణ గౌడ్, ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి పుట్ట వినయ్ కుమార్ గౌడ్, యువజన విభాగం అధ్యక్షులు బాలింగ్ గౌతమ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి లీలానంద గౌడ్, కోశాధికారి నిమ్మల ధాత్రినాథ్ గౌడ్, గౌడ సంఘం ప్రముఖులు పి అశోక్ గౌడ్, యాదగిరి గౌడ్, కరుణాకర్ గౌడ్, రాచమల్ల ఓం ప్రకాష్ గౌడ్, నిమ్మల ఆనంద్ గౌడ్, మూల అనిల్ గౌడ్, ఏకాంత్ గౌడ్,లింగం గౌడ్, మల్లేష్ గౌడ్, రాములు గౌడ్, వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, వీరేందర్ గౌడ్, పవన్ గౌడ్, సాయికుమార్ గౌడ్, జగన్ గౌడ్,గణేష్ గౌడ్,ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ ,చాంద్ పాషా, జహీర్, మల్లేష్ గౌడ్, మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ఏర్పాటు చేసి తీరుతాం బొమ్మ రఘురాం నేత

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి**

ఎల్బీనగర్ కూడలి వద్ద కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ఏర్పాటు కోసం భూమి పూజ చేసేందుకు బొమ్మ రఘురాం నేత మరియు వారి బృందం బయలుదేరగా వారిని పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా బొమ్మ రఘురాం మాట్లాడుతూ సాక్షాత్తు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి తెలంగాణ జాతిపిత కొండా లక్ష్మణ్ బాపూజీ గారిని అసెంబ్లీలో అభివర్ణిం చారు. మరి అలాంటి నాయకుడి విగ్రహ ఏర్పాటుకు ప్రభుత్వం ఎందుకు అడ్డంకులు సృష్టిస్తుంది అని ప్రశ్నించారు. మూడు తరాల ఉద్యమ నాయకుడు, ఆజన్మాం తం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం రాజకీయ పదవులను త్యాగం చేసిన గొప్ప మహనీయుడు మహాను భావుడు కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం ఎల్బీనగర్ చౌరస్తాలో ఏర్పాటు చేయాలని గత కొన్ని సంవత్సరాలుగా బీసీ కులాల సమన్వయ వేదిక ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తున్నామని అన్నారు. 97 ఏళ్ల వయసులో ఎముకలు కొరికే చలిలో ఢిల్లీలో ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు లక్ష్యంగా దీక్ష చేసిన ప్రత్యేక తెలంగాణ వాది కొండ లక్ష్మణ్ బాపూజీ అని తెలిపారు. బీసీ కులాల సమన్వయ వేదిక అధ్యక్షులు బొమ్మ రఘురాం నేత మాట్లాడుతూ విగ్రహ ఏర్పాటుకు ప్రభుత్వం సహకరించాలని లేకపోతే ఎట్టి పరిస్థితుల్లో అన్ని కుల సంఘాలను, తెలంగాణ ఉద్యమ కారులను, రాజకీయ పార్టీల నాయకులను కలుపుకొని ఖచ్చితంగా విగ్రహ ప్రతిష్టాపన చేస్తామని సందర్భంగా తెలిపారు. హౌస్ అరెస్ట్ లో ఉన్న బొమ్మ రఘురాం నేత మరియు



ఇతర నాయకులను వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ఉద్యమకారులు, కుల సంఘాల నాయకు లు సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం, ఓయూ ప్రొఫెసర్ తాటి కొండ రాజయ్య , ఓయూ జేఏసీ చైర్మన్ రాజు నేత, రాపోలు జ్ఞానేశ్వర్ కొండా లక్ష్మణ్ బాపూజీ ఫెడరేషన్ అధ్యక్షులు, తల్లాటి రమేష్ బీసీ కులాల సమన్వయ వేదిక కోశాధికారి, జల్లా నరేందర్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు, తంద్ర ఉపేందర యాదవ్, వెంకన్న, ఊరు కొండ రమాదేవి మాధవి కొండల్ గౌడ్, కేవీ గౌడ్, బొంగు వెంకటేష్ గౌడ్, బిజెపి నాయకులు సామ రంగారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, లచ్చిరెడ్డి, పవన్ పవన్ కుమార్, అంజన్ గౌడ్, రవీందర్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి మరియు వివిధ కుల సంఘాల నాయకులు బీసీ నాయకులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# సన్న బియ్యంతో పేద ప్రజల జీవితాల్లో సంతోషాలు

## - ముడిమ్యాల పిఏసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి



**చేవెళ్ల ఏప్రిల్ 02(ప్రజా జ్యోతి):**

కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యంతో పేద ప్రజల జీవితాల్లో సంతోషాలు నింపిందని ముడిమ్యాల పిఏసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి అన్నారు. చేవెళ్ల మండల పరిధిలోని ముడిమ్యాల గ్రామంలో బుధవారం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని పిఏసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ మరోసారి పేదల పక్షపాతి అని నిరూపించుకుందన్నారు. పేదలు మూడు పూటల తృప్తిగా భోజనం చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించారని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఆమెని ప్రభుత్వం నెరవేరుస్తుంది అన్నారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు.యావత్ దేశంలో సన్న బియ్యం పంపిణీ చేస్తున్న రాష్ట్రంగా తెలంగాణ మాత్రమే నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, డిసిసి ఉపాధ్యక్షులు పడాల రాములు, మైనార్టీ అధ్యక్షుడు వాజిద్, వినోద్, కాజా మొయినుద్దీన్, మాధవ్ రెడ్డి, మల్లప్ప, శంకర్ గౌడ్, హేమంత్, శ్రీనివాస్ గౌడ్, రవి యాదవ్, రామచంద్రయ్య, లక్ష్మయ్య, మంగళ శ్రీనివాస్, సుధాకర్ గౌడ్ రమేష్ గౌడ్ రేషన్ డీలర్ సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వే నంబర్ 145, 163 లో నిర్మాణ అనుమతులు ఇవ్వండి

## - మేడ్చల్ కలెక్టర్ ను కోరిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్ పల్లి, ఏప్రిల్ 02 (ప్రజా జ్యోతి) :**

కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని కెపిహెచ్బి కాలనీ డివిజన్ హైదర్ నగర్ గ్రామ సర్వే నంబర్ 145,163 పార్టలలో ఇళ్ల నిర్మాణం కోసం అనుమతులు జారీ చేయాలని కోరుతూ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రును బుధవారం కలిసి కోరారు. గత మార్చి నెల నుంచి ఇక్కడి సర్వే నంబర్ లలోని సాయి నగర్, సర్దార్ పటేల్ నగర్, వసంత నగర్, భగత్ సింగ్ నగర్, సీబీసీఐడీ కాలనీ, ఎన్ ఆర్ ఎస్ ఏ కాలనీ, ఎస్.ఎస్.కాలనీ లలో గత నలభై ఏళ్లు కిందటనే లే అవుట్ చేసి ఇళ్ల స్థలాలు గా అభివృద్ధి చేసారని అప్పటి నుంచి గత మార్చి నెల వరకు ఇళ్ల నిర్మాణం కోసం గ్రామ పంచాయతీ మొదలుకొని మున్సిపాలిటీలు జిహెచ్ఎంసి వరకు అనుమతులను జారీ చేశారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. గత నెల నుంచి ఇంతవరకు ఇళ్ల నిర్మాణం కోసం అనుమతులను మంజూరు చేయకుండా జిహెచ్ ఎంసి అధికారులు కలెక్టర్ వద్దకు ఫైల్ పంపుతున్నారని, అకస్మాత్తు గా అనుమతులను నిలిపివేయడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అనేక సంవత్సరాలుగా లేని సమస్యలు అకస్మాత్తుగా ఎలా వచ్చాయని ప్రశ్నించారు.

## జై బాబు జై భీమ్ జై సంవిధాన్ నినాదాన్ని పల్లె పల్లెకు తీసుకెళ్లేనా చైతన్యం చేయాలి

**– కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొరుగుల పోచయ్య**



కల్హే ర్. 2. ఏప్రిల్ ప్రజా జ్యోతి

సంగారెడ్డి జిల్లాలోని కల్హేర్ మండలంలో బుధవారం నాడు కాంగ్రెస్ పార్టీ చేపట్టిన జై బాబు జై భీమ్ జై సంవిధాన్ మాదేవ్పల్లి మరియు దేవునిపల్లి గ్రామాలలో ఘనంగా నిర్వహించడం జరిగింది కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూరుగుల పోచయ్య అధ్యక్షతన గ్రామ ప్రధాన వీధుల గుండా వీధుల గుండా జై బాబ్ జై భీమ్ జై సంవిధాన్ చేస్తూ భారీ ఊరేగింపు చేయడం జరిగింది మాత్మ గాంధీ అహింస విధానాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా కల్పించిన వివరించడం జరిగింది అనంతరం ప్రధాన కూడలిలో కార్యకర్తలతో ప్రతిజ్ఞ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఊర్లో పోచయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు జి దేవదాస్ తుకారం రవి మాణిక్యం జైలు జకరయ్య నాగభూషణం పోచయ్య నాగయ్య గో నారాయణ ఉస్మాన్ హనుమంత్ రెడ్డి అశోక్ కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్లలో ప్రారంభమైన హనుమత్ దీక్ష





చేవెళ్ల ఏప్రిల్ 02(ప్రజా జ్యోతి):

ఆధ్యాత్మిక చింతన ద్వారా మానసిక ప్రసాదం తాత చేకూరుతుందని అర్చకులు వాసుదేవ్ అన్నారు. చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని హనుమాన్ దేవాలయంలో బుధవారం చేవెళ్ల ప్రాంతానికి చెందిన భక్తులు హనుమాన్ జయంతి సందర్భంగా దీక్ష తీసుకున్నారు. ఈ సందర్భంగా వాసుదేవ్ మాట్లాడుతూ... హనుమాన్ దీక్ష వల్ల మానసిక ఏకాగ్రత సిద్ధిస్తుందని, అదేవిధంగా త్రికరణ శుద్ధి, మనసా వాచా కర్మణా.. పూజల వల్ల భగవంతుని అనుగ్రహం పొందు తారని తెలిపారు. దీక్ష చేయడం వల్ల మనిషిలో ఉన్న దుర్గుణాలునశించి సద్గుణాలు వృద్ధి చెందుతుందన్నారు. హనుమాన్ జన్మోత్సవం సందర్భంగా దేశం కోసం, ధర్మం కోసం హనుమాన్ దీక్ష తీసుకోవడం గొప్ప విషయం తెలిపారు. దీక్ష తీసుకున్న వారిలో గొంగుపల్లి రాఘవేందర్, అత్తెల్లి జగదీశ్వర్ రెడ్డి, విశ్వరూప చారి, చంద్రశేఖర్, వెంకటేష్, మద్దూరి నర్సింలు, బూర్ల సురేష్, శ్రీపాల్, మహేందర్, సాయి గణేష్ చారి, సురేందర్, నాగ శివ చారి లు ఉన్నారు.

# గ్రామాల్లో ఉపాధి హామీ పనుల్ని వేగవంతం చేయాలి

**– ఎంపీడీఓ నరేందర్ రెడ్డి**

**– గ్రామాల్లో నీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలి**

**– రాజీవ్ యువ వికాస పథకానికి అర్హులంతా దరఖాస్తు చేసుకోవాలి**



యాచారం, ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి):

మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం ఎంపీడీఓ నరేందర్ రెడ్డి పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉపాధి హామీ పనులు, గ్రామాల్లో మంచినీటి సరఫరా, పన్నుల వసూళ్లు, గ్రామాల్లో పారిశుద్ధ్య పనుల నిర్వహణ ఇతరపలు పనులు ఎలా కొనసాగుతున్నాయో వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడారు. ఏప్రిల్ నుంచి ఆర్థిక సంవత్సరం మారడంతో గ్రామాల్లో ఉపాధి హామీ పనుల్ని వేగవంతం చేయాలని అన్నారు. గ్రామీణ పేదలకు ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలు అధిక సంఖ్యలో పనులు నిర్వహించేలా సన్నద్ధం చేయాలని సూచించారు. అన్ని రికార్డులను క్రమం తప్పకుండా ఎప్పటికప్పుడు పొందుపరచాలని అన్నారు. గ్రామాల్లో దాదాపు 100 వరకు నీటి నిల్వ గుంతలు (ఫాం పాండ్) తీసేలా లక్ష్యం ఎంచుకున్నామని అన్నారు. వేసవిలో గ్రామాల్లో ప్రజలకు మంచినీటి మంచినీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఇంటిపన్నులు సకాలంలో వసూలు చేయాలని అన్నారు. గ్రామాల్లో పారిశుధ్య సిబ్బంది పక్కాగా పారిశుద్ధ్య పనులు చేపట్టేలా చూడాలని అన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా నిరుద్యోగ యువత ఏప్రిల్ 14 వరకు దరఖాస్తులు చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. దరఖాస్తు చేసుకునే యూనిట్ల కోసం దరఖాస్తుదారులు పంచాయతీ కార్యదర్శులను సంప్రదించాలని సూచించారు. సమావేశంలో ఎంపీఓ శ్రీలత, ఉపాధి హామీ ఇంజనీరు శివ శంకర్ రెడ్డి, ఏపీఓ లింగయ్య, ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సన్న బియ్యం పథకానికి సంబంధించి బిజెపి నేతలు ఫైర్

**– సన్న బియ్యం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వాటా ఎంత...**

**– రేషన్ షాప్ నిర్వాహకులు మోడీ చిత్రపటం ఏర్పాటు చేయాలి**

**– వివేకానంద నగర్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు వంశీ రెడ్డి**




కూకట్ పల్లి, ఏప్రిల్ 02 (ప్రజా జ్యోతి) :

తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సన్న బియ్యం పథకానికి సంబంధించి బిజెపి నేతలు రాష్ట్ర ప్రభుత్వం పైన ఫైర్ అయ్యారు. ఈ సందర్భంగా వివేకానంద నగర్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు డాక్టర్ వంశీ రెడ్డి మీడియా సమావేశాన్ని నిర్వహించి పలు అంశాలను వివరించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ బియ్యాన్ని అందజేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం వారి వాటా ఎంతనో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. రేషన్ షాపులలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫోటో ఏర్పాటు చేయకుండా కేంద్ర ప్రభుత్వాన్ని నిందిస్తూన్న రాష్ట్ర మంత్రులు, కాంగ్రెస్ పార్టీ నేతలు మాట్లాడడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి లబ్దిదారుడుకు కేంద్ర ప్రభుత్వం 20కిలోలు, రాష్ట్రం ప్రభుత్వం 4 కిలోలు అందజేస్తుంటే కాంగ్రెస్ పార్టీ నేతలు మాత్రం అంత మేమే ఇస్తున్నాం అని ప్రగల్భాలు పలుకుతుంది అని అన్నారు. ఇప్పటికైనా రేషన్ షాప్ నిర్వాహకులు మోడీ చిత్రపటాన్నీ ఏర్పాటు చేయాలి అని లేదు అంటే తానే ప్రతి రేషన్ షాప్ లో ఏర్పాటు చేస్తాం అని హెచ్చరించారు. మరో వైపు హెచ్.సి.యూ ఘటన పైన కూడా స్పందించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పక్కా రాష్ట్రాలకు పర్యావరణ విపత్తులు గురించి గంటలు గంటలు మాట్లాడుతున్నాడని ఇక్కడ చెట్లు నరికితే తప్పు కదా అని విమర్శించారు. ప్రజలు కూడా ఈ విధ్వంసానికి ఎదురు తిరిగి కలిసిగట్టుగా పోరాడాలి అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు నర్సింగ్ రావు, గోపాల్ రావు, రేపన్ రాజు, రవి, రామకృష్ణ, జయశ్రీ, రేణుక, సందీప్ ,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ దైవచింతన అలవర్చుకోవాలి ప్రముఖ వక్త డాక్టర్ దయానంద స్వామి భాస్కర యోగి





**– సచ్చిదానంద సాయన్నార్యుల,శ్రీసాందీవ అచల ఋషి పరిపూర్ణ గురు మందిర్ వార్షికోత్సవం**

చేవెళ్ల ఏప్రిల్ 02(ప్రజా జ్యోతి):

ప్రతి ఒక్కరూ దైవచింతన అలవర్చుకోవాలని ప్రముఖ వక్త డాక్టర్ దయానంద స్వామి భాస్కర యోగి అన్నారు. చేవెళ్ల మండల పరిధిలోని గొల్ల గూడ గ్రామంలో సచ్చిదానంద సాయన్నార్యుల 51వ వార్షికోత్సవం శ్రీసాందీవ అచల ఋషి పరిపూర్ణ గురు మందిర్ వార్షికోత్సవ కార్యక్రమాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి గురు మందిరంలో గురు మందిర వ్యవస్థాపకులు దయానంద నాగుల వెంకటేశం రాజయోగి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భక్తి మార్గంలో నడవాలని సూచించారు. భక్తి మార్గంతో ముక్తి లభిస్తుందని ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలన్నారు. సామాజిక సేవ కార్యక్రమాలను అలవర్చుకోవాలని సూచించారు. ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత ప్రాప్తిస్తుందన్నారు. ప్రతిరోజు భగవంతుని స్మరించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వివేకానంద యాదం రమణ, సచ్చిదానంద వెంకటరెడ్డి, పరిపూర్ణానంద రాగాల నాగేశ్వర రావు, దయానంద వటపత్ర సాయి, సమర సనంద తిరుపతయ్య, బండి చక్రపాణి, మొండి వాగు చేన్నయ్య, బండారు రాజేంద్రప్రసాద్, బిజెపి మండల అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి, యువ నాయకుడు డాక్టర్ మల్గారి వైభవ్ రెడ్డి, నిర్వాహకులు శంకర్ గురు ప్రసాద్, ఆరాధన దేవి, శివకుమార్ శిష బృందం భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్సియు భూముల రక్షణలో నిర్బంధాలెన్నైనా భయపడం

**- సిపిఎం సినియర్ నాయకులు బి మధుసుదన్ రెడ్డి**
**- సిపిఎం పార్టీ జిల్లా కమిటి సభ్యులు పి అంజయ్య**
**- అక్రమ అరెస్టులను వ్యతిరేకిస్తూ సిపిఎం నాయకుల**

యాచారం, ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి):

హెచ్సియులో ఉన్న 400 ఎకరాల భూమిని భవిష్యత్తు తరాలకు, యూనివర్సిటీ అభివృద్ధి కోసం లేకుండా చేసి వేలకోట్ల రూపాయలకు అమ్మి రాష్ట్ర ఖజానా నింపుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తుందని సిపిఎం పార్టీ సినియర్ నాయకులు బి మధుసుదన్ రెడ్డి, సిపిఎం పార్టీ జిల్లా కమిటి సభ్యులు పి అంజయ్య అన్నారు. హెచ్సియులో సిపిఎం పార్టీ నాయకుల అక్రమ అరెస్టులను వ్యతిరేకిస్తూ బుధవారం మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆ నాయకులు తమ నిరసన వ్యక్తం చేశారు. మధుసుదన్ రెడ్డి, అంజయ్య మాట్లాడారు. 400 ఎకరాలాల్లో మూగజీవాలు జాతీయ జంతువు రాష్ట్ర పక్షి జింకలు



నెమల్లు ఇతర జీవాలు బుల్డోజర్ల శబ్దాలకు పరుగులు తీస్తూ చావు బ్రతుకుల మధ్య కొట్టు మిట్టాడు తున్నాయని అన్నారు. 400 ఎకరాల భూమిని యూనివర్సిటీ అభివృద్ధి కోసం కేటాయించాలని భూముల రక్షణ కోసం ఎన్ని కేసులు మోపి నిర్బంధించిన భయపడేది లేదన్నారు. కార్య క్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు పి బ్రహ్మయ్య, చందు నాయక్,మండల కమిటీ సభ్యులు ఎంజే వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రవీణ్ పగడాల హత్యపై సీబీఐతో విచారణ జరిపించాలి

**- నియోజకవర్గ క్రిస్టియన్ పాస్టర్స్ అసోసియేషన్ డిమాండ్**

యాచారం, ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి):

పాస్టర్ ప్రవీణ్ పగడాల హత్యపై సీబీఐతో విచారణ జరిపించాలని పాస్టర్లు డిమాండ్ చేశారు.నియోజకవర్గం క్రిస్టియన్ పాస్టర్స్ ఆధ్వర్యంలో 500 మందితో శాంతి ర్యాలీ చేపట్టారు. ప్రవీణ్ పగడాల మరణం సాధారణ మైంది కాదని, అది ముమ్మాటికీ హత్యేనన్నారు. ఆయన మరణించి ఇన్ని రోజులు కావొస్తున్న ఇంత వరకు పోస్టుమార్టం రిపోర్టు రాలేదన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పాలక ప్రభుత్వాలు కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు.ప్రవీణ్ ది ప్రమాదమా, లేక హత్య అనేది తేలాల్సి ఉందని కాని 100 శాతం మంది ఇది హత్యేనని భావిస్తున్నారన్నారు. కొంతకాలం నుంచి ఆయనకు బెదిరింపు కాల్స్ వస్తున్నాయని చెప్పారని వెంటనే సిబిఐ విచారణ జరిపించి నిజ




నిజాలు బయట పెట్టాలని ర్యాలీ నిర్వహించామన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు పాస్టర్ దినకర్, నియోజకవర్గం క్రిస్టియన్ కో ఆర్డినేటర్ చెరుకూరి రాజు, కార్యదర్శి దేవకుమార్, ప్రకాష్, కరుణాకర్, రవికుమార్, సంజీవ తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**- సిఐటియు ఆధ్వర్యంలో ప్లాంట్ మేనేజర్‌కు వినతి అందజేత**
**- ఆత్మహత్య చేసుకున్న కార్మికుని కుటుంబాన్ని ఆదుకోవాలి**

యాచారం, ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి):

వేధింపులకు గురై ఆత్మహత్యకు పాల్పడిన కార్మికుని కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని సిఐటియు నాయకులు అన్నారు.మిషన్ భగీరథ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించడంతోపాటు ఆత్మ హత్యకు చేసుకున్న కార్మికుని కుటుంబాన్ని ఆదుకోవాలని బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో ఆ నాయకులు ముచ్చర్ల ప్లాంట్ మేనేజర్ వంశీకి వినతి అందజేశారు. కొత్తపల్లి గ్రామ పంపు ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న యాచారం జంగయ్య అధికారుల, కాంట్రాక్టర్, సూపర్వైజర్, వేధింపులు తాళలేక గత నెల17న పురుగుల మందు తాగి ఆత్మహత్యకు చేసు కున్నాడని కుటుంబానికి రూ.5 లక్షలు ఇచ్చి ఆర్థికంగా ఆదుకోవాలని అన్నారు. కార్మికులకు గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించడంతోపాటు కార్మికుల ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యల



పరిష్కారం కోసం పలు దఫాలుగా చర్చలు జరిపినా యాజమాన్యం నుండి ఫలితాలు కొలిక్కి రాకపోవడం వల్లే కార్మికులు విసిగిపోతున్నారని అన్నారు. ఈ నెల 4 లోపు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రాన్ని సమర్పించామన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి చంద్రమోహన్, జిల్లా సహాయ కార్యదర్శి పెండ్యాల బ్రహ్మయ్య, జిల్లా నాయకులు పోచమోని కృష్ణ, మండల కన్వీనర్ చందునాయక్, పలువురు కార్మికులు పాల్గొన్నారు.


# సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి సందర్భంగా మంత్రి దామోదర ఘన నివాళి

అందోలు, ఏప్రిల్02, (ప్రజాజ్యోతి):

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315వ వర్ధంతి సందర్భంగా బుధవారం రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజ నర్సింహ సంగారెడ్డి లోని తన నివాసంలో పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు ఘనంగా నివాళు లర్పించారు. కార్యక్రమంలో జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయ కులు సురేందర్ గౌడ్, సంగమేశ్వర్ గౌడ్, డాకూర్ వెంకటేష్, సామాజికవేత్త కృష్ణ గౌడ్, కాంగ్రెస్ యువ నాయకులు విశ్వం గౌడ్, బీసీ సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.




# నిరుపేదల ఆత్మగౌరవ పథకం



మొయినాబాద్: ఏప్రిల్ 02 (ప్రజా జ్యోతి)

సన్న బియ్యం నిరుపేదల ఆత్మగౌరవ పథకం అని. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాల కృష్ణారెడ్డి పేర్కొన్నారు. మండలం లోని కనకమామిడి గ్రామంలో రేషన్ లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో బుధ వారం ఆయన పాల్గొని లబ్దిదారులకు బియ్యం పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతీ ష్ఠాత్మకంగా చేపట్టిన చరిత్రలో నిలిచిపోతుందన్నారు. అప్పట్లో దొడ్డు బియ్యం ఇస్తే వాడుకునే పరిస్థితి ఉండేది.. కాదని సన్నబియ్యంతో పేదల ఆకలి తీరుతుందన్నారు. సన్న బియ్యం పథకం నిరుపేదల ఆత్మగౌరవ పథకమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు మర్రి రవిందర్రెడ్డి మాజీ సర్పంచ్ జనార్ధన్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు ఆలూరి రాములు, డీలర్ అనంత రెడ్డి సందీప్ రెడ్డి ,వంశి రెడ్డి, రేషన్ కార్డ్ లబ్దిదారులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డిపై అసత్య ఆరోపణలు మానుకోవాలి' మాజీ జెడ్పిటిసి నర్సింహారెడ్డి




కల్హే ర్.2. ఏప్రిల్ ప్రజాజ్యోతి

ఉసంగా రెడ్డి జిల్లా నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి పై కాంగ్రెస్ నాయకులు చేస్తున్న అసత్య ఆరోపణలను మాను కోవాలని కల్హేర్ మాజీ జడ్పీటీసీ నరసింహారెడ్డి తెలిపారు. తమ పార్టీ ఉద్యమ స్ఫూర్తితో సాగిన పార్టీ అని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు పార్టీ కార్యకర్తను ఓర్వలేక చంపారని తెలిపారు. శవ రాజకీయాలు చేయాల్సిన అవసరం తమకు లేదని తెలిపారు. భూపాల్ రెడ్డి ఆరోపణ చేయడం వలన నిజ నిజాలు బయటపడ్డాయని తెలిపారు. ప్రజలు కార్యకర్తలు కాంగ్రెస్ పాలనపై ఇచ్చిన మాట నిలబెట్టు కోవడంలో కాంగ్రెస్ వీఫలమైందని ఏ ఒక్క రైతుకు పూర్తిగా రైతు రుణమాఫీ చేయలేదని రైతు భరోసా ఏ రైతుకు సరిగా రాలేదని. కల్పితమాటలతో కాలయాపన చేయడం జరుగుతుందని ని కావున అసత్య ఆరోపణలు గాని అనుకోవాలని నిజాన్ని నిర్భయంగా ఒప్పు కోవాలని నర్సింహారెడ్డి తెలిపారు. రామ్ సింగ్. మహమ్మద్ ఘని. మాజీ ఆప్షన్ సభ్యులు పార్టీ కార్యకర్తలు పార్టీ ప్రముఖులు ఉన్నారు

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభం

మోమిన్పేట్ ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి )

ఈ రోజు దుర్గం చెరువు గ్రామం మోమిన్ పెట్ మండలంలో రాష్ట్ర శాసన సభపతిగారి ఆదేశాల మేరకు షాపులోని రేషన్ కార్డు లబ్ధిదారుల కు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి దుర్గం చెరువు గ్రామ ప్రజలు సన్న బియ్యంలో పాల్గొనారు దుర్గం చెరువుకాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది నిమిత్తం సన్నబియ్యం ప్రజలు ఎంతో సంతోషంతో రాత్రి అయినప్పటికీ కూడా ప్రజలు ఎంతో సంతోషంతో తీసుకొని వెళ్లడం జరుగుతుంది డీలర్ నాగయ్య తెలిపారు గ్రామ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన హామీని నెరవేర్చాలని గ్రామస్తులు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు.



# ఎస్సి,ఎస్టి కేసులో నిందితునికి జీవిత ఖైదు జిల్లా ఎస్పీ కె,నారాయణ రెడ్డి ఐపిఎస్

ధారూరు ఏప్రిల్ 02( ప్రజా జ్యోతి)

2017 సంవత్సరంలో కోట్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఎస్సి, ఎస్టి నేరంలో నిందితునికి జీవిత ఖైదు మరియు రూ.15,000 జరిమానా విధిస్తూ గౌరవ స్పెషల్ సెషన్స్ (ఎస్సి/ఎస్టి కోర్ట్) జడ్జ్ శ్రీమతి ఎం. భవానీ బుధవారం నాడు తీర్పు ప్రకటించారు అని జిల్లా ఎస్పీ శ్రీ కే. నారాయణ రెడ్డి తెలిపారు.కేసు వివరాలు క్రింది విధంగా ఉన్నాయి. తేదీ: 30.03.2017 రోజు ఉదయం 06.00 గంటల సమయంలో కోట్పల్లి గ్రామంలోని కత్వ క్రింది ప్రాంతంలో గుర్తు తెలియని మహిళా శవం ఉందని తెలుసుకొని ఫిర్యాదుదారుడు దొరటి నర్సయ్య (కోట్పల్లి గ్రామం) గ్రామస్థులతో కలిసి అక్కడికి వెళ్లి పరిశీలించారు. అనంతరం ఆ శవాన్ని తన తమ్ముడి భార్య ఆదెమ్మగా గుర్తించి, వెంటనే పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా, అను మానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. కేసు తీవ్రతను పరిగణనలోకి తీసుకుని, ఈ కేసును హత్య (U/Sec 302 IPC) మరియు ఎస్సి/ఎస్టి (Sec 3(2)(v) Of SC/ST Act 2015) సెక్షన్ల కింద మార్పు చేసి , అప్పటి వికారాబాద్ డీఎస్పీ శ్రీమతి శిరీష రాఘవేందర్ దర్యాప్తు నిర్వహించి, నిందితుడు ఎర్రగొల్ల మహేశ్ (తండ్రి: యాదయ్య, లింగం పల్లి గ్రామం, కోట్పల్లి మండలం) హత్యకు పాల్పడ్డాడని నిర్ధారించి అతన్ని అరెస్ట్ చేశారు.అనంతరం కోర్టులో అప్పటి వికారాబాద్ డీఎస్పీ శ్రీమతి శిరీష రాఘవేందర్ దర్యాప్తు పత్రాలు సమర్పించగా, వాదోప వాదనలు విన్న గౌరవ స్పెషల్ సెషన్స్ (ఎస్సి/ఎస్టి కోర్ట్) జడ్జ్ శ్రీమతి ఎం. భవానీ నిందితుడికి జీవిత ఖైదు మరియు రూ.15,000 జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు. ఇట్టి కేసులో నిందితునికి శిక్ష పడే విధంగా స్పెషల్ పీపీ ఎస్.ప్రతాప్ రెడ్డి, ఇన్వెస్టిగేషన్ అధికారులు అప్పటి వికారాబాద్ డి.ఎస్.పి శిరీష రాఘవేందర్, అప్పటి ధారూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ జే.ఉపేందర్, ప్రస్తుత ఐఓ(వికారాబాద్డి.ఎస్.పి) ఎన్.శ్రీనివాస్ రెడ్డి, కేసు బ్రీఫింగ్ ఆఫీసర్ శ్రీనివాస్ గౌడ్, సిడిఓ మహేశ్వర్ రెడ్డి పనిచేయడం జరిగింది. ఇట్టి అధికారులకు జిల్లా ఎస్పీ శ్రీ కె.నారాయణ రెడ్డి,ఐపీఎస్ అభినందించడం జరిగింది.



# పేదలకు సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మకం మైనార్టీ నాయకుడు ఎస్ఎం గౌసన్

కొడంగల్ ఏప్రిల్ 02 ప్రజా జ్యోతి న్యూస్ :

దేశ చరిత్రలోనే పేదలకు ప్రజా పాలన ప్రభుత్వం రాష్ట్రంలో రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడం చారిత్రాత్మక నిర్ణయమని పేదల సంక్షేమం అభివృద్ధి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోనే సాధ్యమ వుతుందని కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు, మాజీ ఉప సర్పంచ్ ఎస్ఎం. గౌసన్ అన్నారు. రేషన్ ద్వారా పేదలకు బియ్యం పంపిణీ పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించిన సందర్భంగా బుధవారం రోజున విలేకరులతో మాట్లాడిన ఆయన ప్రతి పేదవాడికి కడుపునిండా అన్నం పెట్టాలని లక్ష్యంతో ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తే ఓర్వలేక ప్రతిపక్ష నాయకులు విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు పేదలకు కడుపునిండా అన్నం పెట్టడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు కుటుంబం లో ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ద్వారా 6 కిలోల సన్న బియ్యం ప్రభుత్వం పంపిణీ చేస్తుందన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహా దారులు మహమ్మద్ షబ్బీర్ అలీ గారి కృషితో అటు సంక్షేమం ఇటు అభివృద్ధి పనులు జరుగుతున్నా యన్నారు. వందల కోట్ల నిధుల తో ఇప్పటికే కొడంగల్ మున్సిపాలిటీలో మరియు కొడంగల్ మండలంలో అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు.



# కేటిదొడ్డి మాజీ ఎంపీపీ మనోరమ్మ,చక్రధర్ బిఆర్ఎస్ పార్టీలోనే ఉంటాం

– బాసు హనుమంతు నాయుడు నాయకత్వంలో పనిచేస్తాం

గద్వాల (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 02:

గద్వాల నియోజకవర్గం కె.టీ.దొడ్డి మండల మాజీ ఎంపీపీ మనోరమ్మ మరియు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చక్రధర్ రావుని మాజీ జడ్పీటీసీ, గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకుడు బాసు శ్యామల హనుమంతు నాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. గద్వాల బి ఆర్ఎస్ పార్టీ నాయకుడు కి మటిస్తూ మాజి ఎంపీపీ మనోరమ్మ మాట్లాడుతూ మేము బిఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతామని బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి తము ఎల్లప్పుడు కృషి చేస్తానని అన్నారు.తొలి ముఖ్య మంత్రి కేసీఆర్ బాసు హనుమంతు నాయుడు నాయకత్వంలో మేము పని చేసి గద్వాలలో మరోసారి గులాబీ జెండా ఎగిరే విధంగా కృషి చేస్తామని వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బి అర్ఎస్ పార్టీ నాయకులు మోనేష్, వెంకటేష్ నాయుడు, శేఖర్ నాయుడు, ఎస్ రాము నాయుడు, శ్రీరాములు, తిరుమలేష్, రాజు నాయుడు,ముని మౌర్య, రాజు, గంగన్ పల్లి గ్రామ అధ్యక్షులు లక్ష్మి రెడ్డి, సామెల్, రవీందర్ నాయుడు, కామేష్, రాజు, చంద్ పాషా, మల్లేష్, గోవిందు రెడ్డి, పెద్ద రంగన్న, నర్సింహులు, గోకరి సబ్, ఆశప్ప, గోవిందు, శ్రీనివాసులు, రంగన్న, కృష్ణ, బొజ్జన్న, తాయప్ప, మైబ్, జయన్న, కే.గోకరన్నా, జమ్మన్న మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ముందస్తు జాగ్రత్తగా ఇద్దరు ఎల్ హెచ్ పి ఎస్ నాయకుల అరెస్టు



కేశంపేట ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి)

బుధవారం కేశంపేట మండల కేంద్రంలో ఇద్దరు పోలీసులు ఉదయం 8 గంటలకు పెట్రోలింగ్ నిర్వహణలో ఉండగా కేశంపేట మెయిన్ కూడలిలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రాంబాల్ నాయక్ మరియు లంబాడి హక్కుల పోరాట సమితి మండల జనరల్ సెక్రటరీ నాగుల గడ్డకు చెందిన దేవుజా నాయక్ కులను అరెస్టు చేసినట్లు తెలిపారు తమ లంబాడ కులానికి చెందిన వ్యక్తి ఎమ్మెల్యేకు మంత్రి పదవి అవకాశం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ప్రజల దరినీ పోగు చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడి ంచేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చే కార్యక్రమంలో ఉండగా అది గమనించిన పోలీసులు వారిని ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు ఎస్సై రాజుకుమార్ తెలిపారు.

# పోగొట్టుకున్న పట్టా పాస్ బుక్ ను లబ్ధిదారుడుకు అందజేసిన ఫోటోగ్రాఫర్ సంఘం అధ్యక్షుడు శేఖర్



గద్వాల (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 02:

జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల పట్టణానికి చెందిన హబీబుల్లా పుట్నాల బట్టి వ్యాపారి కు సంబంధించిన పొలము పట్టా పాస్ బుక్కు బుధవారం ఉదయం కొత్త హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఫోటోగ్రాఫర్ శేఖర్కు దొరకడంతో మల్దకల్ మండలం కు సంబం ధించిన పట్టా పాస్ బుక్ కావడంతో ఆంధ్రప్రభ రిపోర్టర్ దామ లక్ష్మీనారాయణ సారథ్యంలో పోగొట్టుకున్న పట్టా పాసు బుక్కును ఫోటోగ్రాఫర్ సంఘం అధ్యక్షుడు శేఖర్ చేతుల మీదుగా లబ్ధిదారుడు కుమారుడు తావుల్లకు ఆంధ్రప్రభ కార్యాలయంలో అప్పజెప్పడం జరిగింది. ఇందులో దామ లక్ష్మీనారాయణ,రిపోర్టర్ జాన్,పండ్ల జగదీష్, ఆర్ఎంపి డాక్టర్ గోపాల్ తదితరులు ఉన్నారు.

# సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి ఘన నివాళి

నాగర్ కర్నూల్ ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

తెలంగాణ విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వ వర్ధంతి సందర్భంగా బుధవారం తిమ్మాజీపేట్ మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నాయకులు పాల్గొని పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆత్మ బలిదానం పాపన్న జీవితాన్ని ఆదర్శం గా తీసుకొని పోరాట స్ఫూర్తిని కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు సాగాది వేణుగోపాల్ గౌడ్, మండల గౌడ్ అధ్యక్షుడు నాగరాజు గౌడ్, చంద్రమౌళి గౌడ్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, తిరుపతి గౌడ్, సందీప్ గౌడ్, రంజిత్ గౌడ్, రాములు గౌడ్, రఘుపతి గౌడ్, శివ గౌడ్, మహేష్ గౌడ్, వెంకటయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఏండ్ల తరబడి రాజ్యాధికారానికి దూరమైన వికలాంగులు...

**- రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో అవకాశం కల్పించాలి**
**- వికారాబాద్ జిల్లా పరిగిలో మట్టి తింటూ భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ బృందం వినూత్న నిరసన**

**పరిగి, ఏప్రిల్ 02 (ప్రజా జ్యోతి)**

మంత్రివర్గంలో అవకాశం కల్పించడంతోపాటు వికలాంగుల సంక్షేమానికి 3000 వేల కోట్లతో ప్రత్యేక బడ్జెట్ ను ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో ఎడ్ల తరబడి రాజ్యాధికారానికి దూరమైన వికలాంగులకు అవకాశం కల్పించాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ అన్నారు. బుధవారం వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గ కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం త్వరలో చేపట్టబోయే మంత్రి వర్గ విస్తరణలో వికలాంగులకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తూ సంఘం నేతలతో కలిసి మట్టి తింటూ వినూత్న నిరసన తెలిపిన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో వికలాంగుల సమాజానికి అనేక హామీలు ఇచ్చి వికలాంగుల ఓట్లను కొల్లగొట్టి ముఖ్యమంత్రిగా గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి తన 15 నెలల పాలనా కాలంలో వికలాంగుల సంక్షేమం గురించి ఆలోచన చేసింది శూన్యమని అన్నారు. ముఖ్యంగా వికలాంగుల సామాజిక వర్గం ఓట్లతో నే అధికారంలోకి వచ్చి ఆ సామాజిక వర్గం పైనే అడుగడుగున వివక్ష ప్రదర్శించిన ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి చరిత్రకి ఏక్కుతాడని, ముఖ్యంగా అసెంబ్లీ ఎన్నికల సమయంలో అధికారంలోకి వస్తే అదే నెల నుంచి వికలాంగుల పింఛన్లు 6000కు పెంచడంతోపాటు ఆర్టీసీ లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని రాష్ట్రంలో వికలాంగుల బ్యాక్లాగ్ ఉద్యోగాలు భర్తీ చేస్తామని రాష్ట్రంలో వికలాంగుల అట్రాసిటీ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేస్తామని రాష్ట్రంలో వికలాంగుల సంక్షేమ శాఖను మహిళా శిశు సంక్షేమ శాఖ నుంచి వేరు చేసి ప్రత్యేక శాఖగా కొనసాగించడంతోపాటు ప్రత్యేక అధికారులను నియమించి



వికలాంగుల సంక్షేమానికి పాటుపడతామని ముఖ్యంగా రాష్ట్రంలోని స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు జనాభా దామాషా ప్రకారం రాజకీయ రిజర్వేషన్ కల్పిస్తామని తన ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్నారని గుర్తు చేశారు. మాజీ పిసిసి అధ్యక్షుడు తెలంగాణ రాష్ట్ర ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ఎన్నికల మేనిఫెస్టోలో వికలాంగులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని తన 15 నెలల పాలనాకారంలో నెరవేర్చకుండా వికలాంగుల సమాజాన్ని చిన్నచూపు చూస్తున్న ధోరణిని భారత వికలాంగుల హక్కుల ప్రదర్శన సమితి రాష్ట్ర కమిటీ పక్షాన పూర్తిస్థాయిలో ఖండిస్తున్నామని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన తీరు మార్చుకొని 78 ఏళ్ల స్వతంత్ర రాజ్యాధికారానికి దూరమై దుర్భర జీవితాలు గడుపుతున్న వికలాంగులకు తన ప్రభుత్వం తెలంగాణలో త్వరలో చేపట్టబోయే మంత్రి వర్గ విస్తరణ లో అవకాశం కల్పించి వికలాంగులను రాజ్యాధికారంలో భాగ్యస్వామ్యం చేయడంతో పాటు ఎన్నికల సమయంలో వికలాంగులకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చేందుకు ఏగవంతంగా చర్యలు తీసుకొని రాష్ట్రంలో వికలాంగుల సంక్షేమం కోసం 3000 కోట్లతో ప్రత్యేక బడ్జెట్ ను ప్రవేశపెట్టి వికలాంగుల సంక్షేమానికి పాటుపడాలని డిమాండ్ చేశారు. సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పోతురాజు అధ్యక్షతన జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో సంఘం పరిగి నియోజకవర్గ ఇంచార్జ్ లక్ష్మయ్య సంఘం పరిగి మండల అధ్యక్షులు చంద్రయ్య సంఘం దోమ మండల అధ్యక్షులు చుక్కయ్య సంఘం వికారాబాద్ టౌన్ అధ్యక్షులు గణేష్ సంఘం నాయకులు చంద్రశేఖర్ రెడ్డి వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా శ్రీవారి రథోత్సవ వేడుక



**- స్వామివారి రథోత్సవ వేడుకలో పాల్గొన్న ముఖ్యమంత్రి కూతురు అల్లుడు**

**కొడంగల్ ఏప్రిల్ 02 ప్రజా జ్యోతి న్యూస్ :**

అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు ఆర్తజనరక్షకుడు అయిన శ్రీ కొడంగల్ మహాలక్ష్మీ వెంకటేశ్వరస్వామి వారి నవాహ్నిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఎనిమిదవ రోజు శ్రీవారి రథోత్సవాన్ని నిర్వర్తించారు ముందుగా ఆచార్యస్వాములు రథానికి వాస్తు రథాంగహోమాలు రథబలి మొదలగు వైదిక క్రతువులు నిర్వర్తించారు పిమ్మట సాధుజన ప్రార్ధనా సార్ధకీకరుణుడు భక్తజన సులభుడు అయిన కోడంగల్ మహాలక్ష్మీ శ్రీనివాసుడు రథాన్ని అధిరోహించారు మొదటగా శ్రీవారి వంశపారం పర్యధర్మకర్తలు నందారం వంశీయులు స్వామివారికి రథ ఆస్థాన నీరాజనాలు సమర్పించారు తరువాత భక్తజనులందరూ స్వామిని దర్శించి రథస్తంకేశవం దృష్ట్వా పునర్జన్మవినస్యతి అన్న ఆర్యోక్తిగా ఆనంద భరితులైనారు ఆ కొడంగల్ శ్రీనివాసుడు భక్తుల మనోరథాలను అధిరోహించి తిరువీధులలో వైభవంగా భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారు రథమందు కోలాహలంగా విహరించారు. అనంతరం



ఆలయ పూజారి రథోత్సవ వేడుక తెలుపుతూ శరీరం అనే రథాన్ని ఆత్మ అనేరథికునితో బుద్ధి అను సారథి ద్వారా మనస్సుయొక్క పగ్గాలు సడలిస్తూ ఇంద్రియాలు అను గుర్రాలు నియంత్రిస్తూ దైవిక మార్గాలలో అందరూ పయనించాలి అని రథోత్సవం ఒక ఉత్సవం మాత్రమే కాదు. భక్తుల హృదయక్షేత్రాలలో తాత్త్వికబీజాలు విత్తే గమనమని తెలిపారు. శ్రీవారి రథోత్సవ వేడుకలో తెలంగాణ ముఖ్యమంత్రి కూతురు అల్లుడు పాల్గొని స్వామివారి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆలయ అర్చకులు , ఆలయ ధర్మకర్తలు వారికి ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదంలు అందజేశారు. స్వామి వారి రథోత్సవం సందర్భంగా వాల్మీకి మండపం (జాత్ర సథలం) లో ఎడ్ల బండలాగుడు పోటి నిర్వహించారు. బండలాగుడు పోటి భక్తులను ఆకర్షించి కనువిందు చేసింది.

# అంత్యక్రియలకు ఆర్థిక సహాయం



**అందోలు, ఏప్రిల్ 02, (ప్రజాజ్యోతి):**

జోగిపేట పట్టణ 12వ వార్డ్ కు చెందిన బరుడి లక్ష్మీనారాయణ ముదిరాజ్ చనిపోవడంతోఅంత్యక్రియలకు ఆర్థిక సాయం అందజేసి జోగిపేట పట్టణ అధ్యక్షులు శివశంకర్ తన ప్రగాఢ సానుభూతిని చాటుకున్నారు. గత కొంత కాలంగా బరుడి లక్ష్మీనారాయణ అనారోగ్యంతో బాధపడుతూ తుది శ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న బీజేపీ పట్టణ అధ్యక్షులు గోపన్ పల్లి శివశంకర్ ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. రూ. 5000 అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేశారు. అధ్యక్షుని తో పాటు బీజేపీ కుటుంబం సభ్యులు మ్యాదరి పాపయ్య, హరీష్, అఖిల్లు ఉన్నారు.

# అక్రమ ఇసుక డంపు పై కోహెడ పోలీసుల కొరడా




**కోహెడ, ఏప్రిల్ 02 (ప్రజా జ్యోతి):**

కోహెడ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆరేపల్లి గ్రామ శివారులో గుర్తుతెలియని కొంతమంది వ్యక్తులు ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా 8 టన్నుల ఇసుకను డంపు చేసినట్లు నమ్మదగిన సమాచారం మేరకు దీనిపై వెంటనే స్పందించిన కోహెడ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఇసుకను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం దీనిని కోహెడ తహశీల్దార్‌కు అప్పగించి, తదుపరి తగిన చర్యలు తీసుకున్నారు.పోలీసులు ఈ అక్రమ చర్య వెనుక ఉన్న వ్యక్తుల గురించి దర్యాప్తు చేపట్టారు.ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక రవాణా, నిల్వలు నిబంధనలకు విరుద్ధమని స్పష్టం చేశారు .ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు ఇలాంటి అక్రమ కార్య కలాపాల పై పోలీసులకు సమాచారం అందించి సహకరిం చాలని విజ్ఞప్తి చేశారు.